# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 16, | పేజీలు -12 | శుక్రవారం - 14 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## ఒక్కరోజే రూ. 3 వేలు పెరిగిన బంగారం ధర...
## రూ.10 వేలు పెరిగిన వెండి

హైదరాబాద్‌లో రూ. 1,31,500కు చేరిన పసిడి ధర




రూ. 1,17,000 పైన పలుకుతున్న 22 క్యారెట్ల బంగారం

రూ. 1,71,000 పైకి చేరుకున్న కిలో వెండి ధర

# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

## ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- ★భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ అత్యుత్తమ గమ్యస్థానం అన్న సీఎం రేవంత్ రెడ్డి
- ★ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా సదస్సులో తెలంగాణ విజన్ ఆవిష్కరణ
- ★చైనా ప్లస్ వన్ మోడల్‌కు తెలంగాణనే ప్రపంచ సమాధానం అని స్పష్టీకరణ




హైదరాబాద్: భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న సీఎం, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని మిగతా..2లో




## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

- ●ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం
- ●ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం
- ●కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

## జూబ్లీహిల్స్ కౌంటింగ్.. వారికే మాత్రమే అనుమతి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన ఫలితాలు నేడు విడుదల

ఓట్ల లెక్కింపు సందర్భంగా అభ్యర్థులు, ఏజెంట్లకు తప్ప ఎవరికి అనుమతి ఉండదు

మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తాం

మొత్తం 10 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుంది

స్పెషల్ పర్మిషన్‌తో ఈసారి 42 టేబుల్స్ ఏర్పాటు చేశాం.




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన ఫలితాలు నేడు(శుక్రవారం) విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అభ్యర్థులు, మిగతా..2లో

## ఎప్ స్టీన్ ఈమెయిల్ లో ట్రంప్ పేరు..
## సంచలన ఈమెయిల్ బయటపెట్టిన డెమోక్రాట్లు




ఓ బాధితురాలితో ట్రంప్ గంటల పాటు ఉన్నారని మెయిల్ లో పేర్కొన్న ఎప్ స్టీన్

ఈ మెయిల్ ను ఆయన తన సహచరురాలికి పంపినట్లు వెల్లడించిన డెమోక్రాట్లు

## ఢిల్లీ పేలుడు కేసులో కీలక మలుపు..
## కాన్పూర్‌లో మరో డాక్టర్ అరెస్ట్!

ఎర్రకోట పేలుడు కేసులో కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్




గతంలో పట్టుబడిన మహిళా డాక్టర్ షాహీన్‌తో నిరంతర సంప్రదింపులు

షాహీన్ ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్న ఏజెన్సీలు

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

## ఒకేరోజు 5 కంపెనీలకు లోకేశ్ భూమిపూజ

- ★ఉత్సాహంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రజలు
- ★సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన తదితర కంపెనీలకు లోకేశ్ భూమిపూజ
- ★వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి భూమిపూజ



విశాఖపట్నం: విశాఖపట్నంలో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఒకరోజు ముందే ఐటీ పండుగ వచ్చింది. సమ్మిట్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేశ్ గురువారం ఒకేరోజు 5 కంపెనీలకు భూమిపూజ చేశారు. పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 30 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కంపెనీల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు నగర ప్రజలు నీరాజనాలు పట్టారు. భారత్‌లో అతిపెద్ద విదేశీ మిగతా..2లో

# రాష్ట్రం నుంచి వెళ్లిన పరిశ్రమలు వెనక్కి..

- ▶భాగస్వామ్య సదస్సు కంటే ముందే పెద్ద మొత్తంలో ఎంవోయూలు
- ▶గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత
- ▶మంత్రి లోకేశ్ ప్రకటించినట్లు ఇంధన రంగంలో రెన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి
- ▶విశాఖలో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న రెన్యూ పవర్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెన్యూ పవర్ సంస్థతో రూ. 82 వేల కోట్ల మేర ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఒప్పందంలో భాగంగా ఈడీబీతో రూ. 60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంవోయూలను రెన్యూ పవర్ సంస్థ కుదుర్చుకుంది. ఏపీలో రూ. 22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గతంలోనే రెన్యూ పవర్ సంస్థ ముందుకు మిగతా..2లో

## విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి

సీఎం చంద్రబాబుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ

విశాఖ అభివృద్ధి, రక్షణ రంగ పరిశ్రమలపై ప్రధానంగా చర్చ

రాష్ట్రానికి డిఫెన్స్ కంపెనీలు, స్టార్టప్‌లను ఆహ్వానించాలని నిర్ణయం

నాలెడ్జ్, టూరిజం హబ్‌గా విశాఖ.. నావీ సహకారం కోరిన సీఎం

నేవీ ప్రాజెక్టులకు అవసరమైన భూమి ఇస్తామని చంద్రబాబు హామీ



అమరావతి: సీఎం చంద్రబాబుతో తూర్పు నౌకాదళ కమాండింగ్-ఇన్-చీఫ్, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యంగా మిగతా..2లో




## విశాఖ సదస్సుకు 3,500 మందితో భారీ భద్రత...

- ●వైసీపీ విష ప్రచారాన్ని సహించం: హోంమంత్రి అనిత
- ●విశాఖ పెట్టుబడుల సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత
- ●సదస్సుపై సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని ఉపేక్షించబోమన్న అనిత
- ●రాజకీయ ఉగ్రవాదం పైనా ప్రభుత్వం సీరియస్‌గా ఉందని వ్యాఖ్య




## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

- ●ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు
- ●'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా
- ●వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ
- ●ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు అని వ్యాఖ్య

## తెలంగాణలో 'బాల భరోసా'..
## చిన్నారుల కోసం సరికొత్త పథకం

### ఐదేళ్లలోపు చిన్నారుల కోసం 'బాల భరోసా' పథకం

- ●రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది చిన్నారులకు ఉచిత వైద్య సేవలు
- ●వివిధ అనారోగ్య సమస్యలకు శస్త్రచికిత్సలు సహా పూర్తిస్థాయి చికిత్స
- ●ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధికి ఈ పథకం అనుసంధానం
- ●వైద్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పథకం అమలు






హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదేళ్లలోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా 'బాల భరోసా' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య మిగతా..2లో

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

మొదటి పేజి తరువాయి

భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖ గూగుల్ ఏఐ హబ్ ప్రకటన తర్వాత నగరానికి ఐటీ కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోగా, తాజాగా సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె.రహేజా, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సెయిల్స్ సాఫ్ట్‌వేర్‌కు శంకుస్థాపన

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ అడ్వాన్స్ సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ ఎండీ %డ% సీఈవో కిరణ్ మాట్లాడుతూ... విశాఖలో రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

ఐస్పేస్ సాఫ్ట్‌వేర్‌కు భూమిపూజ

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సీఈఓ రమేశ్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు. విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేశ్‌తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో-ఫౌండర్ హరి బైర్రెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్‌పై రెండు దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై దృష్టిసారిస్తామని తెలిపారు.

రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు శంకుస్థాపన

విశాఖ మధురవాడ ఐటీ హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటీ స్పేస్/కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లు, జీసీసీ కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేశ్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ చైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1,250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఐటీ/ఐటీఈఎస్ ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ కౌంటింగ్.. వారికే మాత్రమే అనుమతి

మొదటి పేజి తరువాయి

ఏజెంట్లకు తప్ప ఎవరికి అనుమతి ఉండదు అని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ మీడియాతో మాట్లాడుతూ..'జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ నేడు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అవుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తాం. మొత్తం 10 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుంది. స్పెషల్ పర్మిషన్‌తో ఈసారి 42 టేబుల్స్ ఏర్పాటు చేశాం. కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించడానికి స్పెషల్ అధికారిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 186 మంది కౌంటింగ్ సిబ్బంది పని చేస్తారు. కౌంటింగ్‌ను ఎప్పటికప్పుడు ఆర్ఓ పరిశీలిస్తారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా, ఈసీ యాప్ ద్వారా ఫలితాలకు సంబంధించిన అప్‌డేట్స్ ఇస్తాం. అభ్యర్థులు, ఏజెంట్లకు తప్ప ఎవరికి అనుమతి ఉండదు అని చెప్పుకొచ్చారు. జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ..'రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశాం. అన్ని విభాగాల పోలీసు బృందాలను అందుబాటులో ఉంచాం. రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద కూడా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. నిబంధనలు అతిక్రమిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

అమరావతి: తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృతంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో - తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్‌కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ-జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు- ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.

ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ

ఆంధ్రప్రదేశ్‌లో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %జ××% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి-ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు-ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

## రాష్ట్రం నుంచి వెళ్లిన పరిశ్రమలు వెనక్కి..

మొదటి పేజి తరువాయి

గతంలోనే రెన్యూ పవర్ సంస్థ ముందుకు వచ్చింది. దీంతో మొత్తం ఒప్పందాల విలువ రూ. 82 వేల కోట్లకు చేరుకుంది. ఏపీలో పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రెన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల పీవీ ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 గిగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టులను రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రెన్యూ పవర్ అంగీకరించింది. గత ప్రభుత్వంలో రాష్ట్రం వీడి వెళ్లిన కంపెనీలు తిరిగి భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ నిన్న ట్వీట్ చేశారు. నేడు విశాఖలో సీఐఐ సమ్మిట్‌కు ముందే రెన్యూ పవర్ సంస్థతో భారీ మొత్తంలో ఒప్పందాలు కుదిరాయి.

## చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలోని అవకాశాలను వివరించారు. దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులతో పాటు 'చైనా ప్లస్ వన్' మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి" అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని USISPF అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

## తెలంగాణలో 'బాల భరోసా'.. చిన్నారుల కోసం సరికొత్త పథకం

చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సుమారు 8 లక్షల మంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. వీరిలో కొందరు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతుండగా, మరికొందరు వినికిడి, దృష్టి లోపాలు, వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలా గుర్తించిన చిన్నారులందరికీ అండగా నిలిచేందుకే ప్రభుత్వం 'బాల భరోసా' పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద వైకల్యంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. వినికిడి లోపం ఉన్నవారికి అవసరమైన పరికరాలను అందిస్తారు. దీంతో పాటు ఇతర వైద్య సేవలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నాయి. 'బాల భరోసా' పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీకి అనుసంధానించాలని నిర్ణయించింది. ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులుంటే, వాటి చికిత్స ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని (ఆర్‌బీఎస్‌కే) కూడా ఈ పథకంలో విలీనం చేయనున్నారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తెలంగాణ సర్కార్ ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్ర, వారికి అందిస్తున్న చికిత్స, దాని పురోగతిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తారు. ఈ బృహత్తర పథకం విజయవంతమైతే, రాష్ట్రంలోని లక్షలాది మంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్యం అంది, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## విశాఖ అభివృద్ధికి నేవీ సహకరించాలి

మొదటి పేజి తరువాయి

విశాఖ భవిష్యత్ ప్రణాళికల్లో నేవీ భాగస్వామ్యంపై ఇరువురి మధ్య కీలక చర్చ జరిగింది. ఈ సమావేశంలో వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తూర్పు నౌకాదళ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా రక్షణ రంగంలో సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇద్దరూ చర్చించారు. స్వదేశీ నౌకా నిర్మాణం, సాంకేతికత అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నేవీ నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన గురించి కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "విశాఖ నగరం భవిష్యత్తులో అనేక అవకాశాలకు, ప్రతిష్ఠాత్మక సంస్థలకు కేంద్రంగా మారబోతోంది. ఇది ఫ్యూచర్ సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం, నౌకాదళం కలిసి పనిచేయాలి" అని అన్నారు. విశాఖను కేవలం నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగానే కాకుండా, అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూడా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, దీనికి తూర్పు నౌకాదళం సహకారం అందించాలని కోరారు. "నేవీ అంటే కేవలం యుద్ధ శక్తి మాత్రమే కాదు. వారి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరువ చేయాలి. నేవీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన పెరిగి, స్ఫూర్తి పొందుతారు" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏపీ యువత రక్షణ రంగంలో చేరేందుకు చూపిస్తున్న ఆసక్తి సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన అన్నారు. నౌకాదళం చేపట్టే వివిధ ప్రాజెక్టులు, ఇతర కార్యకలాపాలకు అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు సీఎం హామీ ఇచ్చారు.

## ఫలితాన్ని శాసించేది ఆ ప్రాంతాలే!

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 34 కేంద్రాల్లో 60 శాతానికిపైగా పోలింగ్**

**నవీన్‌యాదవ్ ఓటేసిన కేంద్రంలో అత్యల్పంగా 28 శాతమే నమోదు**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోలింగ్ 48.49శాతంగా తేలింది. 34 కేంద్రాల్లో మాత్రం 60శాతానికిపైగా నమోదుకావడం విశేషం. 192 కేంద్రాల్లో 50శాతం మందికిపైగా ఓటేశారు. వాటిలో ఓటర్ల సంఖ్య కూడా అధికమే. గెలుపు గుర్రాన్ని ఈ కేంద్రాలే నిర్ణయించబోతున్నాయి. అక్కడ ఎక్కువ ఓట్లు పొందిన పార్టీనే విజయం వరించనుందని అంచనా. కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం విడుదల చేసిన పోలింగ్ వివరాలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోటీ చేసిన అభ్యర్థులు.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో సంబంధం లేకుండా.. గెలుపుపై విశ్లేషణలు చేసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా పడిన ఓట్లు, అందులో వారికి కలిసొచ్చే ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుంటూ.. గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు.

### పోలింగ్‌లో ఆసక్తికర విషయాలు..

నియోజకవర్గం పరిధిలో వెంగళరావునగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, షేక్‌పేట్, రహ్మత్‌నగర్ డివిజన్లు పూర్తిగా, సోమాజిగూడ డివిజన్ కొంత భాగం ఉంటాయి. సుమారు 4 లక్షల ఓటర్లుండగా.. దాదాపు సగం మంది ఓటేశారు. రహ్మత్‌నగర్ డివిజన్‌లోని 15 కేంద్రాల్లో, బోరబండ డివిజన్‌లోని 13, ఎర్రగడ్డలో 3, వెంగళరావునగర్‌లో ఒక చోట 60 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది.

50 శాతానికిపైగా పోలింగ్ నమోదైన 192 కేంద్రాల్లో.. రహ్మత్‌నగర్ డివిజన్‌లోనివి 73, బోరబండలోనివి 47, ఎర్రగడ్డలోనివి 30, షేక్‌పేట్‌లోనివి 19, యూసుఫ్‌గూడలోనివి 10, సోమాజిగూడలోనివి 9, వెంగళరావునగర్‌లోనివి నాలుగు కేంద్రాలున్నాయి. అత్యల్పంగా పోలింగ్ నమోదైన కేంద్రాలు షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్ డివిజన్లలో ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరీ ముఖ్యంగా.. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలోని కాలనీల్లో చాలా తక్కువ మంది ఓటేయడం గమనార్హం.

ఎగ్జిట్‌పోల్స్ అంచనాల్లో ముందున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఓటేసిన 217వ నంబరు కేంద్రంలో అత్యల్పంగా 28.61శాతం పోలింగ్ నమోదైంది. 'ఈనాడు' స్థానికంగా పరిశీలించగా.. ఇక్కడ ఎక్కువగా పోలీస్ క్వార్టర్స్‌లోని పోలీసులు, స్థానికంగా అద్దెలకు నివాసం ఉండే వ్యక్తులు ఓటర్లుగా ఉంటారు. బదిలీల కారణంగా వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం, కొత్తగా అద్దెలకు వచ్చిన వారికి ఓటు లేకపోవడం వంటి కారణాల వల్ల ఆ కేంద్రంలో తక్కువ మంది ఓటేశారని స్థానికులు తెలిపారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత ఓటేసిన 290వ నంబరు కేంద్రంలో 32.82శాతం, భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డి ఓటేసిన 301వ కేంద్రంలో 41.86శాతం ఓటింగ్ నమోదైంది. బోరబండ రాజ్‌నగర్‌లోని 334వ కేంద్రంలో అత్యధికంగా 72.78 శాతం పోలింగ్ నమోదైంది.

## విశాఖ సదస్సుకు 3,500 మందితో భారీ భద్రత...

అమరావతి: విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దాదాపు 3,500 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రత విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని తేల్చిచెప్పారు. సదస్సుకు హాజరయ్యే ప్రతి వీఐపీ విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేంత వరకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే బాధ్యతను పోలీసు శాఖ తీసుకుందని అనిత వివరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి అప్రమత్తత ప్రకటించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తీవ్రవాదంతో పాటు రాజకీయ ఉగ్రవాదం పైనా తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. విశాఖ సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని ఉపేక్షించేది లేదని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి చర్యలను కఠినంగా అణచివేస్తామన్నారు. గతంలో వలసలకు కేంద్రంగా ఉన్న ఉత్తరాంధ్ర, ఇప్పుడు పెట్టుబడులతో వలస వచ్చేవారికి గమ్యస్థానంగా మారుతోందని మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలు ఇప్పుడు తిరిగి వస్తున్నాయంటే దానికి 'బ్రాండ్ సీబీఎన్', మంత్రి నారా లోకేశ్ కృషి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పట్టుదలే కారణమని ఆమె కొనియాడారు. వారి సమష్టి కృషితోనే రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయని తెలిపారు.

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

హైదరాబాద్: నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## ఎప్ స్టీన్ ఈమెయిల్ లో ట్రంప్ పేరు.. సంచలన ఈమెయిల్ బయటపెట్టిన డెమోక్రాట్లు

అమెరికా: అమెరికాను వణికించిన జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ లో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఎప్ స్టీన్ తన సన్నిహితురాలికి పంపిన ఓ మెయిల్ ను తాజాగా డెమోక్రాట్ నేతలు విడుదల చేశారు. ఈ ఈమెయిల్ లో అమెరికా ప్రస్తుత ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ను ఉద్దేశించి ఎప్ స్టీన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'ట్రంప్ ఓ మొరగని కుక్క అనే విషయం నువ్వు తెలుసుకోవాలి. ఓ బాలిక కొన్ని గంటలపాటు అతడితో మా ఇంట్లో గడిపింది. అయితే అతడి పేరు ఎప్పుడూ ప్రస్తావనకు రాలేదు' అని ఎప్ స్టీన్ పేర్కొన్నాడు. 2011 ఏప్రిల్ 2వ తేదీన తన స్నేహితురాలు గ్లీస్లెయిన్ మ్యాక్స్‌వెల్ కు పంపిన ఈ మెయిల్ లో ఎప్ స్టీన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఎప్ స్టీన్ సిబ్బంది హౌస్ కమిటీకి అందించిన 23 వేల పత్రాల్లో ఈ ఈమెయిల్ ఒకటని డెమోక్రాట్ నేతలు చెప్పారు.

### ఎవరీ ఎప్ స్టీన్..?

అమెరికాకు చెందిన అత్యంత సంపన్నుల్లో జెఫ్రీ ఎప్ స్టీన్ ఒకడు. ఆయన ఓ ద్వీపాన్ని కొనుగోలు చేసి విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడు. అమెరికాలోని ధనవంతులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఎప్ స్టీన్ తరచుగా అక్కడ ఖరీదైన పార్టీలు ఇచ్చేవాడు. ఈ క్రమంలోనే పలువురు మైనర్లతో పాటు మహిళలను అక్రమ లైంగిక సంబంధాలకు వాడుకున్నాడనే నేరారోపణతో ఎప్ స్టీన్ జైలుపాలయ్యాడు. విచారణ జరుగుతుండగానే జైలులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పలువురు ప్రముఖులకు మైనర్లతో విందులు ఏర్పాటు చేశారని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ఎప్ స్టీన్ ఫైల్స్ పేరుతో వెలుగుచూడడం అమెరికా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇలాంటి నేరస్థుడితో ప్రస్తుత ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కు సన్నిహిత సంబంధాలు ఉండేవని డెమోక్రాట్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. తాజాగా బయటపెట్టిన ఎప్ స్టీన్ ఈ మెయిల్ లో ట్రంప్ పేరు బయటపడడం మరోమారు సంచలనం సృష్టించింది.

## ఢిల్లీ పేలుడు కేసులో కీలక మలుపు.. కాన్పూర్‌లో మరో డాక్టర్ అరెస్ట్!

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసు విచారణలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా డాక్టర్ షాహీన్‌తో ఆరిఫ్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. విచారణ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ షాహీన్ ఫోన్ రికార్డులను పరిశీలించినప్పుడు ఆరిఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఆరిఫ్ నీట్-ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో అతను విద్యనభ్యసించినట్లు తెలిసింది. గత వారం అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్.. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు మధ్య కీలక వ్యక్తిగా, ప్రధాన అనుసంధానకర్తగా ఉన్నట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జైష్-ఎ-మహమ్మద్ (జేఈఎం), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్) అనే రెండు ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఫరీదాబాద్ మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ప్రాంగణంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకుని, డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయ్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు, కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ నిసార్-ఉల్-హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి కనిపించకుండా పోయాడు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా, ఆ తర్వాత అల్-ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకుంది.

## ఒక్కరోజే రూ. 3 వేలు పెరిగిన బంగారం ధర... రూ.10 వేలు పెరిగిన వెండి

హైదరాబాద్: బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ. 3 వేలకు పైగా పెరిగి రూ. 1,31,500కు చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,17,000 పైన పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజులో రూ. 10 వేలకు పైగా పెరిగి రూ. 1,71,300కు చేరుకుంది. ఇటీవలి కాలంలో దాదాపు స్థిరంగా ఉన్న బంగారం ధరలు, తాజాగా మరోసారి పెరుగుతూ ఉండడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,200 డాలర్లను దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ఔన్సు ధర 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో ఆర్థిక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఆర్థిక గణాంకాలు వెలువడటంతో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉంది. ఈ కారణంగానే బంగారం ధరలు పెరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశామంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శించారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు. తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు #CreditChorBabu అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉద్ధృతం చేశారు.

# కమ్మదనం గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన

## బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి




(లోకల్ గైడ్)ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో బిజెపి సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి కమ్మదనం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని విద్యార్థులను కోరడం జరిగింది.మంచిగా చదువుకొని, తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లోబిజెపి నాయకులు ఎన్నం నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, ముకుందర్ రెడ్డిశ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

# నవంబర్ 19న కామ్రేడ్ సీపీ రెడ్డి 41వ వర్ధంతి సందర్బంగా - పుస్తక ఆవిష్కరణ సభ. పోస్టర్ ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).ఈనెల 19న చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన రచన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఈనెల 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ నాయకులు అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి వెల్లడించారు. భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను పుస్తకం రూపంలో ముద్రించడం జరిగిందని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 19న పుస్తక ఆవిష్కరణ సభను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరువందల మందితో సభ, వేయి మంది తో ప్రదర్శన ఉంటుందని, ఈసభ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అభిమానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ నాయకులు, అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా కోశాధికారి గజ్జి రవి పిలుపునిచ్చారు.కట్టంగూర్ మండల పరిధిలోని ఈదులూరు గ్రామంలో కామ్రేడ్ బూరుగు అంజన్న విజ్ఞాన కేంద్రం వద్ద సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా గజ్జి రవి, బూరుగు సత్యనారాయణ లు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం, అణగారిన వర్గాల కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమంలో అడుగుపెట్టి ఉన్నత చదువును, ఉన్నత కుటుంబాన్ని, ఉన్నత పదవులను వదిలిపెట్టి ఈ విప్లవోద్యమంలో పనిచేశాడని అన్నారు. ఎక్కడో కర్నూల్ లో జన్మించి పద్దెనిమిది రాష్ట్రాలలో విప్లవోద్యమాన్ని విస్తరింప చేశాడని కొనియాడారు. వేలాదిమంది పేదలకు భూమిని పంచిపెట్టాడని, తను నిర్మించిన ప్రతిఘటన పోరాట లైను ముందుకు తీసుకెళ్లాడని అన్నారు. 1952 లో నందికొట్కూర్ శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసి గెలిచి పార్టీ పిలుపుమేరకు రాజీనామా చేసి ప్రతిఘటన ఉద్యమంలో ప్రయాణం కొనసాగించాడని అన్నారు. తను ఏజెన్సీ జీవితంలో తుపాకీ చేత పట్టుకొని పేద ప్రజలకు అండగా నిలబడుతూ ఎన్నో రచనలు ఉపన్యాసాలు చేశాడని, నవంబర్ 19న ఆయన 41 వర్ధంతి సందర్భంగా ఆయన ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ చేసిన రచనలు ముఖ్యమైనవి పుస్తక రూపంలో తీసుకురావాలని న్యూడేమోక్రసీ కేంద్ర కమిటీ భావించిందని, అందులో భాగంగానే ఈ పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తకావిష్కరణ సభ కు ముఖ్య వ్యక్తులుగా కేంద్ర రాష్ట్ర కమిటీ నాయకులు వీకే పటోలే, వేములపల్లి వెంకటరామయ్య, సాదినేని వెంకటేశ్వరరావు, పి ప్రసాద్, జేవి చలపతిరావు, బి ప్రదీప్, చిట్టి పాటి వెంకటేశ్వర్లు, ఆవునూరి మధు, టి శ్రీనివాస్, టి సుధాకర్, సంధ్య, గోవర్ధన్, ఝాన్సీలు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్యనారాయణ, గంగనబోయిన వీరాంజనేయులు, గోదల పురుషోత్తం రెడ్డి, యాదగిరి రెడ్డి, గజ్జి మల్లయ్య, పెద్దపాటి అంజయ్య, గద్దపాటి అంజయ్య, గద్దపాటి పెద్ద అంజయ్య, నాగులపాటి బిక్షం, దండంపల్లిలింగయ్య, దండంపల్లి అంజయ్య, గద్దపాటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ నారాయణరావు వర్ధంతి నివాళులు అర్పించిన పోచంపల్లి రమణారావు.




నల్లగొండ. ( లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి). కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య ఆధ్వర్యంలోకొత్తకోట ఉండ కాంప్లెక్స్ లో కాలోజి నారాయణరావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘం సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదే అని నినందించిన స్వతంత్ర సమరయోధుడు ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు పద్మభూషణ్ కాళోజినారాయణరావు తెలంగాణ కోసం పరితపించిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గూడ జయరాం ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల వెంకటేశ్వరరావు, గుండం రాజ్ సత్య ప్రకాష్ రావు ప్రముఖ న్యాయవాది చుండూరు శ్రీహరి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ) లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి




వరంగల్ ( లోకల్ గైడ్ ) : విద్యార్థులకు పరిపాలన పట్ల అవగాహన కల్పించాలని, పరిపాలన యొక్క ప్రభావాలను తెలియపరిచినట్లయితే వారు కూడా పలు కార్యకలాపాలను చక్కగా అమలు పరచగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని కొండూర్ ఎక్స్ రోడ్ వద్ద గల ఆల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ ) లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలను తెలియపరచాలని, నాయకత్వపు లక్షణాల యొక్క విశిష్టతను తెలియపరచినట్లయితే వాటిని పెంపొందించుకుంటారని అదేవిదంగా పలు కార్యక్రమాలలో పై చేయి సాధించడమే కాకుండా విజేతలుగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తరగతి గదిలోని విషయాలను నేర్చుకోవడమే కాకుండా సమాజం పట్ల విస్తృతంగా అవగాహనను పెంపొందించుకొని ముందంజలో నిలవాలని సూచించారు. విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని వేడుకగా చాలా ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులు చక్కటి విషయాలను వారి మిత్రులతో పంచుకోవడం ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చక్కటి సందేశాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు

**పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా-ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా**

**నవంబర్ 21 న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు,ప్రపంచ ముత్యకారుల దినోత్సవం**



హైదరాబాద్ నవంబర్ 13: ( లోకల్ గైడ్ ప్రతినిధి) బుధవారం నాడు సోమాజిగూడ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం వారు అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు . ఈ మీడియా సమావేశంలో అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్వహిస్తున్నామని, ప్రపంచ మస్తకారుల దినోత్సవం సందర్భంగా ఈ వేడుకలను పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా- ముదిరాజ్ ఆత్మగౌరవం అజెండాగా ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రాలలో,రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలని మరియు ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగాలని అందరికీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలకు బ్రోచర్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వానికి ఈ విధంగా తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇవ్వాలి అందులో విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలి పెరిగే జనాభాలో ముదిరాజులకు మా జనాభాకు తగ్గట్టు మా వాటా ఇవ్వవలసిందిగా కోరుతున్నామని ,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలు 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించాలని ,జీవో 15 తేదీ ముదిరాజ్, ముదిరాజ్ తెలుగొల్ల బిసి-డి నుండి బీసీ-ఏ కి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసి లో కలిపి జీవో విడుదల చేయాలని , సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ఎల్పీ లెవెన్ టెన్ 2022 ఈ సమస్యను రాష్ట్ర కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేయాలని ముదిరాజుల కోసం రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు అని దానికి 50 కోట్లు మాత్రమే కేటాయించారని దీని బడ్జెట్ని 1000 కోట్లుగా పెంచాలని వాళ్ళు అభ్యర్థించారు . తెలంగాణ ముత్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య మత్స్య కోపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలి నిర్మించాలని గ్రామ మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, తెలంగాణ మత్స్య శాఖ శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని వారికి భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని కోరుతున్నాం.గౌడ కులస్తులకు మరియు నేతన్నలకు 50 సంవత్సరాలుకి ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను మస్త్యకారులకు కూడా 50 సంవత్సరాలకే ఉద్దీపం వృద్ధాప్య పింఛన్లని ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.




ఈ సమావేశంలో పిట్టల వెంకట నరసయ్య రాష్ట్ర సెక్రటరీలు జనరల్ సెక్రటరీలు ప్రధాన కార్యదర్శులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వ పాలన .... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మంగాపురం తండా అభివృద్ధికి 7 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు**

**బుద్ధారం గ్రామాభివృద్ధికి 12 కోట్ల 24 లక్షల రూపాయలు మంజూరు**



నేలకొండపల్లి : లోకల్ గైడ్ :రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించి మంగాపురం తండ గ్రామంలో 30లక్షలతో, బుద్ధారం గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మంగాపురం గ్రామంలో 30 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసుకున్నామని, గత 20 నెలల కాలంలో 57 లక్షలతో మంగాపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని మంత్రి తెలిపారు. మంగాపురం నుంచి నాచేపల్లి వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రావి గూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షలతో బీటీ రోడ్డు పనులు పూర్తి చేసామని అన్నారు. గ్రామంలో 7 లక్షల రూపాయలతో అంగన్వాడి భవనం నిర్మించామని, 22 నెలల కాలంలో మంగాపురం తండా అభివృద్ధికి 7 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామంలో 26 లక్షల రూపాయల తో సిసి రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి గండ్రాయి బీటీ రోడ్డు పైన 7 కోట్ల రూపాయ లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసామని మంత్రి తెలిపారు. బుద్ధారం గ్రామానికి గత 22 నెలల కాలంలో 12 కోట్ల 24 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.




**నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి:**

నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు 20 లక్షల 29 వేల రూపాయల విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను మంత్రి అందజేసి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పెద్దపీట వేసి పని చేస్తున్నదని తెలిపారు. పేదప్రజలకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని అన్నారు. వైద్య రంగం పట్ల పేద ప్రజలకు అనేక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పంచాయతీ రాజ్, డిసిఓ, హార్టికల్చర్, గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార జాతరకు ఘనంగా స్వాగతించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సిపిఐ నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎమ్ .బాలనర్సింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యం నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి . పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి కోరారు.. గురువారం ప్రచార జాత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గం లోని మండల పార్టీ సభ్యులు,అభిమానులు నల్లగొండ పట్టణం లోని పార్టీ సభ్యులు, ట్రేడ్ యూనియన్ నాయకులు పార్టీ అభిమానులు ప్రచార జాత ఈనెల 19న సాయంత్రం 5.00 గంటలకు నల్లగొండకు వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రచార జాత పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి లెనిన్, ముండ్ల ముత్యాలు, యూసుఫ్, ధోటి పాండరీ, బి .వెంకటయ్య, కె .నారాయణ, అక్కలయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో కాకతీయుల యుగానికి చెందిన శ్రీ సుందర మౌళేశ్వరస్వామి

**పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు..**



ముదిగొండ: లోకల్ గైడ్ :ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం గారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రజలకు అంకితం చేశారుప్రజలకు అంకితం చేశారురాష్ట్రంలో ఎంత విద్యుత్ అవసరం పెరిగినా అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నాం. ఉచిత విద్యుత్తు, రైతులకు ఉచిత సరఫరా అన్నవి కాంగ్రెస్ ప్రభుత్వాల కట్టుబాట్లు. ప్రజల సొమ్మును దోచుకునే వ్యవస్థలకు తావు ఇవ్వం.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణం పూర్తిచేసినంత వేగంగా బిల్లులు విడుదల చేస్తాం. విద్యారంగ అభివృద్ధికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తూ, పిల్లల భవిష్యత్తును బలోపేతం చేస్తున్నాం.మహిళల ఆత్మస్థైర్యం కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం లక్ష్యం. రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. వేలాది ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం.మధిర నియోజకవర్గంలోని ఇందిరా మహిళా డైరీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.మధిర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మీరు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువచ్చేలా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని డిప్యూటీ సీఎం అన్నారు.



# " నీ వాహనం వేగంగా వెళ్తుంది... కానీ నీ జీవితం ఆగిపోతుంది "

**రోడ్డు ప్రమాదాల నివారణకై వినూత్న కార్యక్రమం మొదలు పెట్టిన నల్లగొండ జిల్లా పోలీస్ ..**

**రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యాక్రమం ద్వారా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. నేషనల్ హైవే 65, చిట్యాల మండలం వెలిమినేడు వద్ద "నీ వాహనం వేగంగా వెళ్తుంది.. కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే నినాదం ద్వారా యాక్సిడెంట్ కి గురైన కారును చూపుతూ హోర్డింగ్ ఏర్పాటు చేసి




వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.వాహన చోదకులు అతివేగం తో ప్రయాణించడం, సీట్ బెట్టు పెట్టుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం మద్యం తాగి వాహనాలు నడపటం లాంటి అనేక తప్పిదాల వల్ల నిత్యం అనేక ప్రమాదాలకు గురై ఎంతో మంది క్షతగాత్రులు,మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. వాహన చోదకులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇలాంటి హోర్డింగులు చూడడం వల్లన వేగ పరిమితి మించకుండా, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండుటకు అవగాహన కలిగి ఉంటారని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు.వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డుపైన ఉన్నటువంటి సూచికలను గమనిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు జరుగుటకు గల కారణాలు తెలుసుకొని వెంటనే తగు నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మధు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులను అరిగోస పెడుతున్న సర్కార్

**పోడు పట్టాలు ఇవ్వకుండా, రైతుల చేతులకు బేడీలు వేస్తారా**

**-ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి**



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లా లక్షిడిపేట ఫారెస్ట్ ఆఫీస్ వద్దకు తమ సమస్యలు పరిష్కారించాల ని కోరుతూ వినతి పత్రం అందించేందుకు వచ్చిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. గత 20 ఏండ్లగా భూమిని నమ్ముకొని సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారులు బెదిరింపులు, అక్రమ కేసులు బనాయించడం ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటి కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు పోడు భూములకు పక్కా పట్టాలిస్తామని, కల్లి బోల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతుల చేతులకి సంకెళు వేయడం ఎంతవరకు సబబు అని, ఎద్దు ఏడ్చిన ఎవుసం..రైతు ఏడ్చిన రాజ్యం, బాగుపడిన చరిత్ర ఇప్పటివరకు లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టి నామరూపాలు లేకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన 27 మంది పోడు రైతుల మీద వారెంట్ జారీ చేయడం, ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు పాల్పడడం దారుణం. ఇప్పటికే పోడు రైతుల విషయంలో వారికి న్యాయం చేసేలా బీజేపీ పోరాటం చేస్తుంది. రైతుల పక్షాన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఫారెస్ట్ అధికారుల వేధింపులు, పోలీసుల అక్రమ అరెస్ట్ లు ఆపి, వారికి పోడు పట్టాలను అందించాలని డిమాండ్ చేస్తున్నము లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతాం అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

**-వియెన్ డాంగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సుపై రెండు వారాల కార్యశాల నిర్వహణ**





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హోచిమిన్ నగరంలో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్, చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి అనే ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్య పరచడానికి, ప్రయోగాలు చేయడానికి, ఆవిష్కరణల ను ప్రోత్సహించడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా వస్తాయో యువకులు గ్రహించి నప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నించడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యానించారు. వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించ డానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వామ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నాలు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.

# సైబరాబాద్‌లో తెలంగాణలోనే మొదటి హోం గార్డ్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవిష్కరణ

**-సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి**



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణలోనే తొలిసారిగా సైబరాబాద్ హోం గార్డ్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ స్థాపించారు. హోం గార్డ్స్ సిబ్బంది ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఈ సొసైటీ ఏర్పాటు చేసారు.నిర్వాహక సంఘం ఎన్నికలు నవంబర్ 12న రాష్ట్ర కోఆపరేటివ్ ఎలెక్షన్ అథారిటీ పర్యవేక్షణలో న్యాయంగా, పారదర్శకంగా జరిగాయి. అన్ని అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కొత్తగా ఎన్నికైన సభ్యులు బి. గోపాల్, ఎం.అశోక్ కుమార్, ఈ.బుచయ్య, పి.నరేందర్ రెడ్డి, టి.మణ్మధరావు, జి.చినమ్మ, జయలక్ష్మి. సొసైటీ ఎగ్జ్ఆఫిషియో సభ్యులుగా అధ్యక్షుడు డాక్టర్ గజరావు భూపాల్, (జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్), ఉపాధ్యక్షుడు: జె.కె.షమీర్ (ఏడీసీపీ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్), ఖజాంచీ, ఎం. విజయ్ ఆనంద్ (ఆర్ఐ, హోం గార్డ్స్). ఎన్నికల అనంతరం కొత్త కమిటీ సభ్యులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వారికి అభినందన లు తెలియజేస్తూ సమర్థత, నిబద్ధతతో సొసైటీ నిర్వహించాలన్నారు. మున్ ముందు దశలో హోం గార్డ్స్ కోసం ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టే యోచనలో సొసైటీ ఉందని అధికారులు తెలిపారు.ఈ సొసైటీ ఆవిష్కరణతో హోం గార్డ్స్ సంక్షేమం, ఆర్థిక సబలీకరణ దిశగా మరో కీలక అడుగు పడిందని తెలిపారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం..

**వరదలో బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు**

**ప్రమాదం జరిగిన బాధితులకు ఇచ్చిన మాట**

**ప్రకారం అనతికాలంలోనే వరద సహాయం**

**జిల్లా ప్రజల పక్షాన మీడియా సమావేశంలో**

**ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు.**




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ లో వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం సత్వరమే ఆర్థిక సహాయం అందించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ మేరకు




హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తో కలసి మాట్లాడారు.మొంథా తుఫాన్ కారణంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజల ఇళ్లకు నష్టపరిహారం మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఇళ్లను ముఖ్యమంత్రి గారే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇచ్చిన మాట ప్రకారం అనతికాలంలోనే వరద సహాయం అందజేశాం అన్నారు.మొత్తం రెండు జిల్లాలకు గాను హనుమకొండ జిల్లాకు రూ. 7.03 కోట్లు,వరంగల్ జిల్లాకు రూ. 5.05 కోట్లు,మొత్తం రూ. 12.08 కోట్ల వరద సాయం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 48 కాలనీలు నీట మునిగాయి. మొత్తం 4,790 ఇళ్లు వరద నీటిలో దెబ్బతిన్నాయి. ఆ నష్టానికి ప్రభుత్వం రూ. 7,18,50,000 నిధులు విడుదల చేసిందని అన్నారు.ఈ సంఖ్యలు కేవలం అంకెలు కాదు ఇవి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.అక్టోబర్ 31న వర్షాలు పడితే, నవంబర్ 11 నాటికే నిధులు నేరుగా మంజూరు చేయడం ఇది మా ప్రభుత్వ స్పందన ఎంత వేగంగా ఉందో చెప్పే సాక్ష్యం ఇది అని తెలిపారు.మునుపటి ప్రభుత్వాల కాలంలో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు, కేవలం పేపర్ ప్రకటనలతోనే హామీలు ఇచ్చి, ప్రజల కష్టాలను మరచిపోయారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కాదు, చర్యలతో చూపిస్తోంది అన్నారు.ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, ప్రజలకు న్యాయం చేయాలనే, వారి పక్కన నిలబడాలనే ప్రజా ప్రభుత్వం ధృఢసంకల్పం అని మాట్లాడారు.జిల్లా ప్రజా ప్రతినిధులు అందరం కలిసికట్టుగా పని చేసి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం అన్నారు. గతంలో వరదలలో సహాయం పేరిట దోచుకున్న పరిస్థితి బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు.బాట పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి బయలుదేరిన కవిత.మీ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు అని ఎమ్మెల్యే నాయిని అన్నారు.వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం బాధాకరం తప్పకుండా ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని వారు మాట్లాడారు.ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ ప్రభుత్వ స్మశాన వాటిక భూమిలో కబ్జా

**-బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం**

**-ప్రజాప్రతినిధులతో అండతో ఓ బిల్డర్ కబ్జా**

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిర్యాదు**




రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ గ్రామం, శేరిలింగంపల్లి మండల పరిధిలో ప్రభుత్వ స్మశాన భూమిగా కేటాయించిన స్థలంపై జరుగుతున్న అనుమానాస్పద నిర్మాణ కార్యకలాపాలు స్థానిక ప్రజలలో తీవ్ర ఆందోళనకు కారణమయ్యాయి. ప్రభుత్వ ఆస్తి పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలు వెల్లడించిన వివరాల ప్రకారం, 2012 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా చందానగర్ గ్రామ సర్వే నంబర్లు 174,188లో కలిపి మొత్తం 2 ఎకరాలు 8 గుంటలు స్మశానవాటిక (శ్మశాన భూమి)గా కేటాయించబడింది. ఆ స్థలం సంవత్సరాలుగా గ్రామ ప్రజలు అంత్యక్రియల కోసం ఉపయోగిస్తున్నారు. అయితే ఇటీవల జీహెచ్ఎంసీ (జిహెచ్ఎంసి) ద్వారా 2024 ఏప్రిల్ 25న సర్వే నంబర్లు 176, 176/ఏ/1 లో నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. స్థానికుల అనుమానం ప్రకారం, ఆ నిర్మాణం యొక్క కొంత భాగం సర్వే నంబర్ 174లోని ప్రభుత్వ స్మశాన భూమిలో కబ్జా చేశారు అని తీవ్ర అనుమానం వ్యక్తమవు తోంది. దీంతో భౌగోళిక సరిహద్దుల వక్రీకరణ, అధికారులతో కుమ్మక్కు, అలాగే ప్రజల మతాచారాల కు భంగం కలిగే అవకాశం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత విభాగాలకు పలు ఫిర్యాదులు చేసినప్పటికీ, తహసీల్దార్, ఆర్డీవో, ఎడీ అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేయర్ లు ఇప్పటివరకు పిర్యాదు చేసిన స్పందించక పోవడం ప్రజలలో అసంతృప్తి కలిగిస్తోంది. ఈ సందర్భంగా స్థానికులు కలుగజేసుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్సీ మల్లన్న స్పందించి కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, రంగారెడ్డి జిల్లాని కోరుతూ, సర్వే నంబర్లు 174, 176, 188లపై తక్షణమే సంయుక్త సర్వే నిర్వహించాలి అని, ప్రభుత్వ స్మశాన భూమి సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, రక్షణ చర్యలు తీసుకోవాలి అని, అలాగే అనుమానాస్పద నిర్మాణాల పై విచారణ జరిపి, తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలి అని, ప్రజల అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం ఒక ఆక్రమణ సమస్య మాత్రమే కాకుండా, సామాజిక నైతికత, మతాచారాలు, ప్రజాస్వామ్య బాధ్యతలకు సంబంధించిన అంశం అని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలిసి కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.

**జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు .17 శాతం తేమతో, తాలు ,తరుగు లేకుండా. నాణ్యత ప్రమాణలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమ ను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.పి పి సిసెంటర్లో రైతులతో



మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగినారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బంది లేవని చెప్పారు. పత్తి కొనుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రైతులు 12 శాతం వరకు తేమ వచ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని అప్పుడు పత్తి కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు, ఉన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు సైకాలజీ కౌన్సిలింగ్ లు నిర్వహించాలి

**గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్**



లోకల్ గైడ్: కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల్లో విద్యార్థిని, విద్యార్థులకు సైకాలజిస్టులతో కౌన్సిలింగ్ లు నిర్వహించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, గురుకులాల పూర్వ విద్యార్థి మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, గురుకులాల సెక్రటరీలను, ఇన్చార్జిలను కోరారు. ఎందుకంటే గురుకులాల్లో విద్యార్థులు కొంత మానసిక ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ కౌన్సిలింగ్ లు అవసరం అన్నారు.అలాగే విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకునేలా ఈ కౌన్సిలింగ్ లు ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని గురుకులాల్లో సైకాలజీ కౌన్సిలింగ్ లు నిర్వహించడం జరిగింది. ఈ సైకాలజీ కౌన్సిలింగ్ అనేది ప్రతి సంవత్సరం రెండుసార్లు విద్యార్థులకు అందిస్తే బాగుంటుందన్నారు.

# చౌటుప్పల్ క్యాంపు కార్యాలయంలో మరోమారు కంటి పరీక్షలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) చౌటుప్పల్ మున్సిపాలిటీలో చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోలేని వారికి మరల గురువారం చౌటుప్పల్ లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు.. వ్యవసాయ పనుల దృష్ట్యా, వ్యక్తిగత కారణాల వల్ల మున్సిపాలిటీలో మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలకు హాజరు కాని వారికి గురువారం కంటి పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలు చౌటుప్పల్ పట్టణంలోని పలు వార్డుల నుండి క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. 47 మంది కి డాక్టర్లు కంటి పరీక్షలు నర్వహించగా వారిలో 29 మంది ఆపరేషన్ కు ఎంపికయ్యారు.. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో అనారోగ్య కారణాల వల్ల 3 గ్గురు వ్యక్తిగత కారణాల వల్ల మరో 5 గురు వెళ్లలేకపోయారు. మిగిలిన 19 మంది ని కంటి ఆపరేషన్ల కోసం వెంటనే హైదరాబాద్ కి తరలించారు.

# హెచ్ఎంటీ హిల్స్, ఇందిరానగర్ కాలనీలలో

**-సేవరేజ్ లైన్ పనులకు**

**అధికారులతో కలిసి పరిశీలించిన-కార్పొరేటర్..నార్నె శ్రీనివాసరావు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మించాల్సిన సేవరేజ్ లైన్ పనుల కోసం విద్యుత్, నీటి సరఫరా, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సేవరేజ్ లైన్ మార్గం హెచ్.టి. లైన్ కింద ఉండటంతో సమస్య పరిష్కారం కోసం విద్యుత్, నీటి సరఫరా, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన, సమస్యను తక్షణమే పరిష్కరించి సేవరేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను అని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, సమన్వయంతో సంతులితంగా, సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని అందరి సమిష్టి కృషితో హైదర్‌నగర్ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతాం. ఏ చిన్న సమస్య అయినా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సరఫరా విభాగం ఏఈ ప్రియాంక, సూపర్వైజర్ నరేంద్ర, విద్యుత్ విభాగం ఏఈ దయానంద్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్ పెక్టర్ మహదేవ్, నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయ ద్వారా కల్తీ లేని ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుంది.

**రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).సహజ వ్యవసాయం ద్వారా కల్తీలేని , ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే నాణ్యతతో పంటలు పండుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం ఆమె మునుగోడు నియోజకవర్గం లోని కిష్టాపురం గ్రామంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా యువ రైతు జక్కుల వెంకటేశ్ పండిస్తున్న సహజ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సహజ పంటలను ఏ విధంగా పండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు .ఈ పంటల వలన లాభాలు, పంటలు ఏ విధంగా ఉన్నాయి ,ఈ పంటలు కావలసిన సహజ ఎరువులు వంటి వివరాలు అడిగారు. జీవామృతం జీవగణామృతం వాడతామని వెంకటేష్ చెప్పారు. సహజ వ్యవసాయం ద్వారా రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, నాణ్యమైన పంటలు, పర్యావరణానికి హాని లేకుండా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, జిల్లాలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులు ఈ పద్ధతిని అవలంబిస్తే భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయగలుగుతారని అన్నారు. సహజ పద్ధతిలో సాగు చేయాలనుకున్న రైతులకు సాంకేతిక సాయం అందించాలని అధికారులకు సూచించారు.ఈనెల 22 న నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉదయాదిత్య భవన్ లో సహజ వ్యవసాయంపై విజయరామ సహజ వ్యవసాయ నిపుణుల అవగాహనశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రెవిన్యూఅదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఆర్డీవో శ్రీదేవి ,జిల్లా అనంతరెడ్డి ఏడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల నేస్తం!

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల
- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా



కూసుమంచి: లోకల్ గైడ్ :కూసుమంచి : పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బీసీ ధర్మ పోరాట దీక్ష నల్లగొండలో విజయవంతం.

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీపై ఒత్తిడి పెంచాలి. తెలంగాణలో ఎంపికైన బిజెపి ఎంపీలు బాధ్యత తీసుకొని పార్లమెంటులో చట్ట సవరణ చేయించాలి. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. నల్గొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరిపే కార్యక్రమాలలో భాగంగా నల్లగొండలో ఎన్జీ



కళాశాల దగ్గర చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష ప్రారంభించబడినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామరాజు మాట్లాడుతూ,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని, అందుకొరకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి దాన్ని ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరినారు. రాష్ట్రంలో ఎన్నికైన బిజెపి ఎంపీలు బాధ్యత తీసుకొని 42 శాతం రిజర్వేషన్ల అమ్మల కొరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వాటికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత వారి పైన ఉన్నదని ఆ దిశగా వారి ప్రయత్నించాలని కోరినారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తండు సైదులు గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ కేశ బోయిన శంకర్ ముదిరాజ్ బీసీ జేఏసీ కోఆర్డినేటర్ నేలపట్ల సత్యనారాయణ బీసీ జేఏసీ కో చైర్మన్ లు. కాసోజు విశ్వనాథం, , నకిరేకంటి కాశయ్య గౌడ్, చిక్కుళ్ళ రాములు, , జివాది ఇంద్రయ్య, పసుపులేటి సీతారాములు, గోకి కార్ శంకర్, వాడపల్లి సాయిబాబా, బీసీ జేఏసీ ఆర్గనైజర్స్ గాంధారి వెంకటేశ్వర్లు, నల్ల సోమ మల్లన్న, సొల్లేటి రమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, గంజి బిక్షమయ్య నేత, జెల్లా ఆదినారాయణ, , కుడదల ఎల్లం రాజు, నల్ల మధు యాదవ్,, చాగంటి రాములట, సింగారం మల్లయ్య ముదిరాజ్, బీసీ జేఏసీ గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ కొల్లోజు సత్యనారాయణ గుంటోజు గోవర్ధన చారి తదితరులు హాజరైనారు.

# ఆదిత్య నగర్ సెక్టార్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో -బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు




శేరిలింగంపల్లి, ,(లోకల్ గైడ్ ప్రతినిధి): బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోమల బాయి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్‌పేట్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బాల్య వివాహాలు చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఆర్థిక అవసరం, సాంప్రదాయాలు, భద్రత కారణాలతో ఇప్పటికీ కొందరు బాల్యవివాహాలను ఆచరిస్తున్నారని చెప్పారు. భారతదేశంలో బాల్యవివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం, బాలురకు 21 సంవత్సరాలు, బాలికలకు 18 సంవత్సరాల లోపు వివాహం చట్టవిరుద్ధ మని ఆమె గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, అవగాహన ద్వారానే వాటిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, భాగ్యరేఖ, ఐసిపిఎస్ సరస్వతి, అశ్రీత ఎన్‌జీఓ శ్వేత, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించాలి.

## సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి. సహజ మరణానికి ఐదు లక్షల ఇవ్వాలి. రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె దేవేందర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (సిఐటియు) చినపాక లక్ష్మీనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ లో అవుట రవీందర్ (సిఐటియు), దోటి వెంకన్న (ఏఐటియుసి), బి నరసింహ (ఐఎఫ్ టీ యు) అధ్యక్ష వర్గంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు అపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. అందులో భాగంగా జరిగే ఈనెల 25న కలెక్టరేట్ ధర్నా, డిసెంబర్ 5న చలో లేబర్ కమిషనర్ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నూనె రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఎండి సలీం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, బి ఆర్ టి యు నాయకులు బోడ ఇస్తారి, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా నాయకులు గుండ నాగయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,ఎస్ సైదాచారీ, కె ఎస్ రెడ్డి జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు, యూనియన్ నాయకులు గుండె రవి,రేవెల్లి యాదయ్య, నరేందర్, బీసీ డబ్ల్యూ నాయకులు సాగర్ల మల్లయ్య, నాగరాజు, సతీష్, మన్యం శంకర్ కత్తులరవి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

## రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని



లోకల్ గైడ్ :పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మందమర్రి మండల పరిధిలోని బురదగూడెం మదర్సా ఎదురుగా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా,ఆయన కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి.మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం బొక్కల గుట్టకు చెందిన ఒల్లపు నరసయ్య(45),తన కుమారుడు ఒల్లపు వెంకటేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బొక్కల గుట్ట నుండి మందమర్రికి వస్తున్నారు. ఈ క్రమంలో బురదగూడెం మదర్స సమీపంలో రాంగ్ రూట్‌లో అతివేగంగా,అజాగ్రత్తగా వస్తున్న ఒక ట్రాలీ ఆటో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒల్లపు నరసయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే ఆతన్ని అంబులెన్స్ లో మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మృతుడి కుమారుడు వెంకటేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.మృతుని భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.రాంగ్ రూట్‌లో ప్రయాణించి ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలను వాహనాలు నడిపించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.షార్ట్‌కట్ మార్గాలను ఉపయోగిస్తు రాంగ్ రూట్‌లో రావడం వల్ల సక్రమంగా,నిబంధనల మేరకు వచ్చేవారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని,వాహనదారులు ఎవరు కూడా రాంగ్ రూట్‌లో రాకుండా తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాలను జప్తు చేసి,అలాంటి వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# త్రివేణి లో కన్నుల విందుగా వార్షిక క్రీడా సంబరం



ఖమ్మం, లోకల్ గైడ్:బాలల దినోత్సవ సందర్భంగా ఖమ్మం త్రివేణి ప్రైమరీలో వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ విద్యార్థులను మరియు అతిథులను అలరించింది. ఈ క్రీడా ఉత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఖమ్మం నగరంలోని గురుదత్త నేత్రాలయ కు చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం నందనందన్ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన



విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి అత్యంత తోడ్పాటును అందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు సందీప్ సిబ్బంది పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

# కొనుగోలు కేంద్రాల్లో దళారులకే ప్రాధాన్యం?

**- తేమ పేరుతో రైతులకు తప్పని తిప్పలు.**

**- దినం మొత్తం పత్తి కొనుగోలు కేంద్ర వద్ద పడిగాపులు.-**

**తూకంలో చిన్న సన్నకారు రైతులకు టోకరా.**



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామ సమీపంలో గల కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) సంబంధిత సుమిత్ర కాటన్ మిల్లు పత్తి కొనుగోలు కేంద్రంలో నిజమైన రైతులను కాదని దళారులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అంటూ పలువురు పత్తి రైతులు ఆరోపిస్తున్నారు. పత్తి విక్రయించేందుకు మిల్లు వద్దకు వస్తే, చిన్న సన్న కారు రైతులను కాదని దళారులకు సంబంధించిన వాహనాలను తూకం చేసి, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏం చేయలేక ఆకలి, దప్పిక కొని దినమంతా కొనుగోలు కేంద్రం వద్దనే పడిగాపులు కాస్తున్నాము అని అన్నారు. అయితే రైతుల పత్తి తూకం చేయకుండా మిల్లు యజమానులు, దళారులు కలిసి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. స్లాట్ బుకింగ్ చేసుకొని సరియైన సమయానికి కొనుగోలు కేంద్ర వద్దకు వెళ్లిన కూడా దినమంతా కాలక్షేపం చేస్తున్నారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్లు మిల్లు యాజమాన్యం పైన చర్యలు తీసుకొని రైతు సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల రైతులు అధికారులను ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేస్తున్నారు.

### తూకంలో విషయంలో మోసం!

పత్తి విక్రయించేందుకు సుమిత్ర కాటన్ మిల్లుకు వెళితే ఐదు కిలోలు తక్కువ చేసి తూకం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇలా ఎందుకని ప్రశ్నిస్తే గాలి వస్తుంది అందుకే 5 కిలోలు తక్కువ చూపిస్తుంది అంటూ గాలి పేరుతో కుంటి సాకులు చెప్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా క్వింటాల్ పత్తి పైన 15 నుంచి 18 మధ్య తేమశాతాన్ని చూపిస్తున్నారు అంటూ అభిప్రాయం వ్యక్తం చేశారు.

రైతుల పట్ల వివక్ష.

పత్తి విక్రయించేందుకు కొనుగోలు కేంద్రం వద్దకు వస్తే వాహనాలు ఎక్కువ ఉన్నాయి. సమయం పడుతుంది అని దళారులకే ప్రాధాన్యతనిస్తూ వారి వాహనాలను వెంటవెంటనే కాలీ చేయిస్తున్నారు. రైతులేమో ఉదయం నుంచి సాయంత్రం వరకు తిండి, నీరు లేక గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. దాహం వేస్తే రైతులకు కనీసం త్రాగటానికి నీటి వసతులు కూడా ఏర్పాటు చేయలేరు. ఒకవేళ బయటకు వెళ్దాం అన్నా వెళ్లలేని పరిస్థితి. తక్షణమే సంబంధిత అధికారులు ,మార్కెట్ కమిటీ చైర్మన్లు సుమిత్ర కాటన్ మిల్లును సందర్శించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.కోటపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇక్బాల్.

# కమ్మదనం గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన

## బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో బిజెపి సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి కమ్మదనం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని విద్యార్థులను కోరడం జరిగింది.మంచిగా చదువుకొని, తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లోబిజెపి నాయకులు ఎన్నం నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, %ఱ% కృష్ణయ్య, ముకుందర్ రెడ్డిశ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

## బీసీల ధర్మపోరాట దీక్ష కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష



ప్రెస్‌క్లబ్ పెద్దపల్లి, నవంబర్ 13:(లోకల్ గైడ్)బీసీలందరం యుద్ధం ప్రకటించాం.. బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆపేదిలేదని జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. గురువారం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కోసం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ అధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలువుమేరకు జిల్లాకేంద్రంలో బీసీ ధర్మపోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని, గతంలో సైతం బీసీ బంద్, మౌనదీక్ష తదితర కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎలాగైతే పోరాటం చేశారో.. అదే పద్దతిలో రిజర్వేషన్ల కోసం బీసీలందరూ ఐక్యంగా పోరాడుతామన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతోమంది యువకులు ప్రాణాలు త్యాగాలు చేశారు. నేడు బీసీ రిజర్వేషన్లు కోసం అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం బీసీలను డిమాండ్స్‌ను గుర్తించి స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మెన్ ఎన్.శంకర్, వైస్ చైర్మెన్ కొండి సతీష్, చిలారపు పర్వతాలు, ఆకుల వివేక్‌పటేల్, ఎస్.స్వప్న, ఎస్.కొమరయ్య, ఎన్.రాజేందర్, కే.నవీన్‌యాదవ్, డి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ పిఆర్ఓ కు డిజిపి ప్రశంసా పత్రం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ పోలీస్ పిఆర్ఓ ల 3రోజుల శిక్షణ శిబిరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పిఆర్ఓ బత్తిని కార్తీక్ కు ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతు ప్రజలతో పోలీసులు కలిపే వంతెనలుగా పిఆర్ఓలు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని కోరారు.ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ నిజమైన ప్రతిష్టను సమాజానికి చేరవేయడం ప్రధాన బాధ్యత అని,మీ మాట,మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సూచించారు.సమాచారాన్ని సరిగ్గా సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ఠ పెరుగుతుందని,నేటి ఆధునిక సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ చాలా కీలకం అని పేర్కొన్నారు.అదేవిధంగా పిఆర్ఓ లు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి,పోలీస్ ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో పాటు వివిధ జిల్లాల పిఆర్ఓ లు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఈనెల 17న కలెక్టరేట్ వద్ద గొర్రెకాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన



పెద్దపల్లి, నవంబర్ 13:(లోకల్ గైడ్)గొర్రెకాపరుల సమస్యలు పరిష్కారం, విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 17న పెద్దపల్లి కలెక్టర్ వద్ద చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో గొర్రెలు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్‌శాఖతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అరకొరగా పరిహారం అందించి చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్‌శాఖ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రమాదంలో గొర్రెల కాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలన్నారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణ సహాయం అందించాలని. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణం అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కెవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించాలనే పలు డిమాండ్లతో ఈనెల 17న సోమవారం రోజున పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపరులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లానాయకులు దారం రాజుయాదవ్, బత్తుల లింగంయాదవ్, మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్ వాడి భవనాన్ని ప్రారంభించిన ఎన్నారై డాక్టర్ అలోక్ అగర్వాల్

ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కడియాల కుంట తండాలో ప్రారంభం

పాల్గొన్న సిడిపిఓ షాద్నగర్ ఉదయ మరియు డబ్ల్యు సి డబ్ల్యు డిపార్ట్మెంట్ షబానా హస్సేన్

ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్ సుజాత



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని కడియాలకుంట తండలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఈరోజు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎన్నారై డాక్టర్ అలోక్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. తాండ కు చెందిన విద్యార్థులకు ఎన్నో రోజుల నుండి అంగన్వాడి భవనం లేకపోవడంతో అద్దె భవనాల్లో అంగన్వాడి నిర్వహణ జరుగుతుంది. దీంతో సంవత్సరం క్రితం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారికి అడగగా వారు తమ సొంత నిధులతో భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అందించడం జరిగింది. అనంతరం సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ... అంగన్వాడి భవనాన్ని నిర్మించినందుకు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అలోక్ అగర్వాల్ ను విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే విధంగా తమ యొక్క సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలోక్ అగర్వాల్ తో పాటు సిడిపిఓ ఉదయ మరియు జనరల్ సెక్రటరీ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ షబానా హుస్సేన్ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి, స్కూల్ హెడ్మాస్టర్ శరత్, కాశిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ దీన శంకర్, కడియాల కుంట తండా మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్ , ప్రైమరీ స్కూల్ టీచర్ మన్ని శ్రీను నాయక్ మరియు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# తాండూరులో నకిలీ కరెన్సీ నోట్ల కలకలం!

- హైదరాబాద్‌లో ముఠా గుట్టు రట్టు.
- వివరాలు వెల్లడించిన పోలీసులు.




లోకల్ గైడ్ /తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూరులో నకిలీ కరెన్సీ 500నోట్ల తయారీ కలకలం రేపింది. హైదరాబాద్‌లో ఓ ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో గుట్టు రట్టు అయ్యింది. ముఠా వెనుక ఉన్న సూత్రధారి.. నకిలీ నోట్లు ఎలా తయారు చేస్తారు అనే విషయాలను పోలీసులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...కోస్గి మండలం గుండిమల్ గ్రామానికి చెందిన కస్తూరి రమేష్ బాబు, అతని సోదరి రామేశ్వరిలపై గతంలో నకిలీ నోట్ల విషయంలో పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయి. కొన్ని నెలలుగా రమేష్ బాబు, రామేశ్వరిలు తాండూరు పట్టణం కోకట్ రోడ్డు మార్గంలో ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. గతంలోనే నకిలీ నోట్ల తయారీలో నైపుణ్యం ఉన్న రమేష్ బాబు 500 నోట్లను అసలు మించి ఉండేలా నకిలీ నోట్లను తయారు చేశాడు. వాటిని చలామణి చేసేందుకు ఇన్‌స్టాగ్రాం ద్వారా పోస్టు పెట్టారు. ఇది చూసిన అబ్దుల్ వహీద్, తహెర్ చూసి రమేష్‌ను సంప్రదించారు. వారు ఓ ముఠాగా ఏర్పడి నోట్ల చలామణికి పాల్పడుతున్నారు.

ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు బృందాన్ని పట్టుకున్నారు. పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 950 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 950 నకిలీ నోట్లతో రూ. 4లక్షల 75వేలను తయారు చేశారని తెలిపారు. ఈ మేరకు గుట్టు రట్టు కావడంతో రమేష్ బాబు, 8 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

**నకిలీ నోట్ల తయారీ ఎలా అంటే..**

ఈ కేసులో నిందితుడైన కస్తూరి రమేష్ బాబు ముందుగా 500 నోటును స్కాన్ చేసి ప్రింట్ తీస్తారు. జేకే బాండ్ పేపర్‌తో సమానంగా కట్ చేసి.. ఆ వెంటనే ఓ గ్రీన్ ట్యాగ్‌ను పేపర్‌తో అతికించి అసలుకు మించిన నకిలీ నోటును తయారు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ముందుగా రమేష్ బాబు నుంచి వాహిద్, అతని స్నేహితులు ఒక అసలు నోటుకు నాలుగు నకిలీ తీసుకుని, తరువాత వారు సోహైల్, ఫాహెద్ అలీలకు ఒక అసలు నోటుకు మూడు నకిలీ నోట్లు, ఆ తరవాత వారిద్దరు ఇమ్రాన్, ఒమర్‌లు ఒక అసలు నోటుకు రెండు నకిలీ నోట్లు అందిస్తూ చలామణిని ప్రారంభించారు. ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు నకిలీ ముఠాను పట్టుకున్నారు.

# పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ....

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు

ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ

200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం

మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి, నవంబర్ 13:(లోకల్ గైడ్)పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి వర్యులు శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూతమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అడవి సోమనపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 40 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని అన్నారు.అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.... ఎమ్మెల్యే నాయిని

## తొలిసారి సోమిడి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):గురువారం,సోమిడి,కాజీపేట.రైతు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని .ప్రజా ప్రభుత్వం రైతు అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం కాజీపేట సోమిడిలో నూతనంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.గతంలో కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక రైతు దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించి అమ్మేవారని తమ ఆవేదన అర్థం చేసుకుని రైతుల పక్షపాతిగా నిలిచిన ఎమ్మెల్యే కి స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రైతులు సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బలంగా ఉంటే గ్రామం బలంగా ఉంటుంది, గ్రామం బలంగా ఉంటే తెలంగాణ రాష్ట్రం బలంగా ఉంటుందని తెలిపారు.గతంలో పాలించిన నేతలు సోమిడి రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవు. కానీ, మా ప్రభుత్వం ఆ లోటును గుర్తించింది అన్నారు. స్థానికంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే కాజీపేట, సోమిడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని భావించి జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష జరిపి, సోమిడిలో కచ్చితంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నేను విజ్ఞప్తి చేశాను అన్నారు.ఇంతవరకు సోమిడి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల రైతులు సమీప ప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడేవారు అన్నారు. ఇకపై రైతులు తమ గ్రామంలోనే ధాన్యం విక్రయించగలిగేలా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చాం అని తెలిపారు.రైతు మన రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభం అన్నారు. రైతు చెమట చిందిస్తేనే మన కుటుంబాలు అన్నం తింటాయి అని కొనియాడారు. ప్రతి రైతు ధాన్యానికి సరైన ధర లభించాలి, ఎవరూ నష్టపోకూడదు అనే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కేంద్రం ద్వారా రైతులు మధ్యవర్తుల జోలికి వెళ్లకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్మే అవకాశం కలుగుతుంది అన్నారు. ధరలో పారదర్శకత ఉంటుంది, డబ్బులు సమయానికి రైతుల ఖాతాల్లో జమ అవుతాయి అని తెలిపారు. ఇది రైతు గౌరవాన్ని కాపాడే దిశలో పెద్ద ముందడుగు వేసాం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు క్షేమం రుణమాఫీ పథకం ద్వారా రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాం అని తెలిపారు. రైతు బంధు పథకాన్ని పారదర్శకంగా కొనసాగిస్తూ, ప్రతి ఎకరాకు నేరుగా రైతుల ఖాతాల్లో సహాయం జమ అవుతుందని అన్నారు.రైతు బీమా ద్వారా పంట నష్టం కలిగినప్పుడు రైతు కుటుంబాలకు తక్షణ సాయంఅందించబడుతుంది అన్నారు.పంట ఉత్పత్తి మెరుగుపడటానికి ఉచిత విద్యుత్, ఎరువుల సరఫరా, రైతు సమన్వయ సమితులు వంటి వర్గాలతో గ్రామస్థాయి నుండి రైతు దాకా పూర్తి మద్దతు అందిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయశ్రీ రాజాలి ,ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోల్లు 48 గంటల్లో రైతుల ఖాతాలోకి డబ్బులు..



పెద్దపల్లి జిల్లా కాలేశ్వరంపూర్ మండల్ నవంబర్ 13 (లోకల్ గైడ్)కాల్వశ్రీరాంపూర్ మండలం మిర్జంపేట మరియు వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం రోజున ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు సెంటర్లను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గారు...ఈ సందర్భంగా మాట్లాడుతూతాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి 5వ సారి కొనుగోల్లు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్లో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. రైతులు కూడా వడ్లను ఆరబెట్టి 17 శాతం లోపు తేమ ఉండేట్టు చూడాలని కోరారు. వడ్లను అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం సెంటర్లలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సెంటర్లలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్...

బడుగు బహీనవర్గాల నాయకుడు

పేద ప్రజల ఆశాజ్యోతి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జిల్లేడు చౌదరిగూడెం మండలానికి చెందిన

2లక్షల 86 వేల 500 విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కు లు అందజేత





( లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లేడు చౌదరిగూడెం మండలానికి చెందిన 2లక్షల 86 వేల 500 విలువ గల సీఎం ఆర్ ఎఫ్ చెక్కు లను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సీఎం ఆర్ ఎఫ్ చెక్కు లను అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు,తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ అశోక్,ఎంపీపీ తనయులు ఆంజనేయులు , మండల యూత్ అధ్యక్షులు కుమార్, సత్యంరెడ్డి,శివమౌళి,నర్సింహులు, నవీన్ గౌడ్, యాదగిరి గౌడ్, వెంకటేష్, రామచంద్రయ్య, భాస్కర్ గౌడ్, మోహన్, పద్మారం వెంకటేష్ యాదవ్, బొమ్మగాళ్ళ వెంకటేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌కు సర్వం సిద్ధం –సీఈఓ సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ , (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సీ.సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 14న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌ల పరిశీలనతో కౌంటింగ్ ప్రారంభమవు తుందని తెలిపారు. ఈ ఉపఎన్నికలో మొత్తం 59 మంది అభ్యర్థులు (నోటాతో కలిపి) పోటీలో ఉన్నందున, 42 కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు కోసం ఎన్నికల కమిషన్ ప్రత్యేక అనుమతి ఇచ్చిందని వివరించారు. మొత్తం ప్రక్రియ గరిష్టంగా 10 రౌండ్లలలో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. లెక్కింపు పనులను ఈసీఐ సాధారణ పరిశీలకులు పర్యవేక్షించ నున్నారని, ఇందుకోసం మొత్తం 186 మంది సిబ్బందిని, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, నియమించినట్లు సీఈఓ తెలిపారు. లెక్కింపు ప్రక్రియలో (రియల్‌టైమ్) అప్‌డేట్స్‌ను ఎల్‌ఈడీ స్క్రీన్లు, ఈసీ యాప్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లోకి అభ్యర్థులు, వారి ప్రతినిధులు, అనుమతిచ్చిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, ఇతరు లెవరికీ అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కౌంటింగ్ రోజున భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినట్టు, కౌంటింగ్ సెంటర్ పరిసరాలలో సెక్షన్ 144 అమలలో ఉంటుందని, ఎలాంటి ఉల్లంఘనల జరిగిన కఠిన చర్యలు తప్పవని సీఈఓ హెచ్చరించారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు వర్ధంతి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ఎమ్మెల్యే నాయిని స్మరించుకున్నారు.నవంబర్ 13 తేదీ కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహోన్నతమైన కాళోజి తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక సిరిమాను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# : గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్

ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్

టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష

కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్

గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు

షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్

హెచ్సీఏ అక్రమాల పరంపరను

విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు

ఐదు జోన్ల నుండి 30 జట్ల ఎంపికకు రంగం సిద్ధం

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు





ఖమ్మం : లోకల్ గైడ్: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం...

2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.

# ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

ముదిగొండ: లోకల్ గైడ్ :పాఠశాలల సమగ్రాభివృద్ధి జరగాలివచ్చే విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తవ్వాలిప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాల మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలిముదిగొండ మండలం గంధసిరిలో ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖలపై సమీక్షించిన డిప్యూటీ సీఎంఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం గంధసిరిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళా డెయిరీ లో మొదటి విడతగా గేదెల సేకరణ చేసినట్లు, రెండో విడత క్రింద ఓసి ల నుండి 125 మంది లబ్ధిదారుల ఎంపిక చేసి గేదెల సేకరణ చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారిని, పాడి పోషణ పట్ల ఆసక్తి ఉన్న వారిని చేయాలన్నారు. పశుగ్రాసం కోసం పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. క్లస్టర్ల వారిగా ఉన్న పశువులు, రాబోయే పశువులను దృష్టిలో పెట్టుకొని రోజుకు, నెలకు ఎంత పచ్చి గ్రాసం, ఎంత ఎండు గ్రాసం అవసరమో అంచనా వేసి, వాటి సరఫరాకు నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎండుగ్రాసం కు సంబంధించి ప్యాకేజి కవర్లపై ఇందిరా మహిళా డెయిరీ లోగో ముద్రించాలన్నారు. ప్రతి గేదెకు షెడ్డు ఉండేలా, షెడ్డుపై సోలార్ ప్యానల్ ఉండేలా కార్యాచరణ చేయాలన్నారు. కావాల్సిన షెడ్లను ఉపాధిహామీ క్రింద మంజూరుచేసి, పనులు వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. షెడ్లకు అంతటా ఒకే డిజైన్ ఉండేలా మోడల్ డిజైన్ చేపట్టాలన్నారు.పశు సంపద సంరక్షణకు పశు వైద్యశాలలను బలోపేతానికి, కావాల్సిన వైద్యులు, సిబ్బందికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గేదెలను పశు వైద్యులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయాలని, ప్రతి గేదెకు ఒక నెంబర్ కేటాయించి, వాటి హెల్త్ కార్డు తయారుచేయాలని అన్నారు.ఇప్పటికే గేదెలు అందించిన లబ్ధిదారులు పాలను విజయ డెయిరీ కి అందిస్తున్నారని, బ్యాంకు కిస్తీ పోనూ, మిగులు మొత్తము ఆదా చేయడానికి బ్యాంకర్లతో సంప్రదించి సేవింగ్స్ ఖాతాలు తెరవాలని అన్నారు. ఖర్చులు పోనూ మిగిలిన సొమ్మును దుబారా చేయకుండా ఆదా చేసుకొనెలా అవగాహన కల్పించాలని, ఈ దిశగా సమావేశాలు పెట్టి, ఆదా డబ్బును ప్రకటించి, ఎక్కువ మొత్తంలో ఆదా చేసిన 1, 2, 3 స్థానాల్లో ఉన్న వారికి బహుమతులు ఇచ్చి, ప్రోత్సహించాలని అన్నారు. మధిర నియోజకవర్గంలో పాఠశాలల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలానికి 3 పాఠశాలలు ఎంపిక చేసి 800 మంది విద్యార్థులకు సరిపోను సకల వసతుల కల్పన చేసి, ప్రయివేటు పాఠశాలలకు మించి వసతుల కల్పన చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణాకు కార్యాచరణ చేసి ఒక సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం లో ఉన్న కళాశాల భవనాల నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సిరిపురం జూనియర్ కళాశాల, ఐటిఐ, మధిర కళాశాల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు.బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఈ దిశగా వచ్చే మే మాసానికి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ చేయాలన్నారు.మధిర ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పరికరాల కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వైద్యుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని నర్సింగ్ కళాశాల కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వైరా ఆసుపత్రికి సెంబంధించి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరమ్మ మహిళా డెయిరీ సక్సెస్ గా నడవడానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. పశుగాసం సరిపోను పకడ్బందీగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. క్లస్టర్ల వారిగా పశుగ్రాసం సరఫరాకు నిరుద్యోగ యువతకు గుర్తించి, వారికి ఉపాధికల్పనకు చర్యలు చేపడతామన్నారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ఆదేశాల ప్రకారం చర్యలు తీడుకుంటామన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ చైతన్య జైనీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మధిర నియోజకవర్గ తహాశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఏపీఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫరూఖ్ నగర్ మండలం లో వివిధ గ్రామాల పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 6 లక్షల 74 వేలు రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాజ్ గౌడ్ నేతలు, హాజిపల్లి దర్శన్ , తుపాకుల శేఖర్, సక్రు నాయక్, హైదర్ గోరి ,ఎల్. సురేష్ గౌడ్, రమేష్ గౌడ్,రంగంపల్లి సురేష్ గౌడ్.. మాజీ ఉపసర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్.. మాజీ అధ్యక్షులు.. ఎండి ఫకీర్ పాష...మాజీ వార్డు సభ్యులు.. సందుగారి లక్ష్మీ కాంత్ రెడ్డి ..గోదా రమేష్ యాదవ్... రంగంపల్లి శ్రీధర్ గౌడ్... పయ్యాల హరికృష్ణ యాదవ్... షాబాద్ శంకరయ్య యాదవ్.. గోదా వంశీ యాదవ్.. తదితరులు పాల్గొన్నారు.

# రూ.11.79 కోట్ల భారీ అంతర్రాష్ట్ర జిఎస్టీ మోసగాలను పట్టుకున్న

–సైబరాబాద్ క్రైమ్ డిసిపి ఏ ముత్యం రెడ్డి




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ పోలీసులు భారీ జిఎస్టీ మోసాన్ని వెలికితీశారు. నిందితులు పది సంవత్సరాల కృత్రిమ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు సృష్టించి, తప్పుడు బిల్లులు, నకిలీ టర్నోవర్ చూపించి రూ. 11.79 కోట్ల విలువైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసి) మోసపూరితంగా పొందినట్లు విచారణలో తేలింది. ఈ మోసంలో నిందితులు ఆధార్, పాన్, అద్దె ఒప్పందాలు, విద్యుత్ బిల్లులు వంటి నకిలీ పత్రాలను ఉపయోగించి ప్రభుత్వ పోర్టల్‌లను మోసపూరితంగా వినియోగించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, క్రైమ్ నంబర్: 62/2025, 2025 సెప్టెంబర్ 3, ఈఓడబ్ల్యు పోలీస్ స్టేషన్, సైబరాబాద్. అరెస్టయిన వారు 2025 నవంబర్12న సోహిల్ మురద్ అలీ లఖాని అలియాస్ సోను (34), అబిడ్స్, హైదరాబాద్ ప్రధాన నిర్వాహకుడు. ఎండి అక్రమ్ హస్ నుద్దిని (43), ఆడిక్‌మెట్, హైదరాబాద్ ఇతను మధ్యవర్తి. తప్పించు తిరుగుచున్న ముగ్గురు అబ్దుల్లా (మాస్టర్ మైండ్), సయ్యద్ ముజ్తబా హుస్సేని అలియాస్ ఆజమ్ (టెక్నికల్ నిపుణుడు), ఆయితి రాజశేఖర్ (ఆపరేటర్), మోసం చేసిన విధానం నిందితులు పది కృత్రిమ సంస్థల పేర్లతో జిఎస్టి రిజిస్ట్రేషన్లు తీసుకుని, తప్పుడు కొనుగోలు, అమ్మకాల బిల్లులు సృష్టించి నకిలీ టర్నోవర్ చూపారు. ఎటువంటి వస్తువుల చలనం లేకుండా ఐటిసి క్లెయిమ్ చేశారు. వాస్తవ వాహన నంబర్లతో కృత్రిమ ఈ-వే బిల్లులు రూపొందించారు. మొత్తం 52 సంస్థలు, 8 రాష్ట్రాలు, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, హర్యానా, ఒడిశా, ఛత్తీస్ గఢ్, కర్ణాటక, గుజరాత్). కృత్రిమ టర్నోవర్: రు. 53.73 కోట్లు మోసపూరిత ఐటిసి రు11.79 కోట్లు ఈ-వే బిల్లులు, 405. కృత్రిమ జిఎస్టీ రిజిస్ట్రేషన్లు పది, ప్రభుత్వా నికి నష్టం: రు. 11.79 కోట్లుఈ కేసును సైబరాబాద్ ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్ ఏసీపీ ఎస్.రవీందర్ దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తు ఏ. ముత్యం రెడ్డి, డీసీపీ క్రైమ్, ఈఓడబ్ల్యూ పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# కాంగ్రెస్ నాయకుల అవినీతిపై చర్యలు తీసుకోవాలని నిరసన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న పలు అవినీతిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడి భూకబ్జాలు చేస్తున్నారని,ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవినీతి,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో కమీషన్లు తీసుకుంటు,బెదిరింపులు,దాడులు లాంటి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వారిపై చట్ట ప్రకారం విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల ధర్మేందర్,రాజేష్,మద్దెల గోపి,ఖలీం,ఖలీల్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# 100సంవత్సరాల ముగింపు సభ జాత ప్రారంభం.....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సిపిఐ ఆవిర్భవించి100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు.ఈ మేరకు గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్ లో కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ సభకు అన్ని రాష్ట్రాలతో పాటు 40దేశాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.ముగింపు సభ సందర్భంగా రాష్ట్రంలో 3జాతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 15నుండి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి బస్సు జాత ప్రారంభమవుతుందని,ఈ జాతాకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె మణికంఠ రెడ్డి లు నాయకత్వం వహిస్తారని,అదేవిధంగా ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.మంచిర్యాల జిల్లా 3నియోజకవర్గాల నుండి100 బైకులు ఈ జాతాలో పాల్గొంటాయని పేర్కొన్నారు.ఈ జాతలో పార్టీ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,కార్మికులు,కర్షకులు,అశేష ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,బొంతల లక్ష్మీనారాయణ,బొల్లం తిలక్ అంబేద్కర్,చిప్ప నరసయ్య,కొంకుల రాజేష్,రత్నం రాజం,బొంకూరి రామచందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి ఆర్థిక సహాయం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలం గెర్రె గ్రామానికి చెందిన తలండి శ్రావణి ఇటీవల హత్యకు గురైన ఘటనపై జిల్లా పరిపాలన యంత్రాంగం స్పందించింది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ లు బాధిత కుటుంబ సభ్యులకు 4లక్షల12వేల500 ఆర్థిక సహాయం ధృవీకరణ పత్రాలు,అదేవిధంగా ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద 5లక్షల విలువైన ఇల్లు నిర్మాణానికి సంబంధించిన పత్రాలను గురువారం అందజేశారు. అంతేకాకుండా పొదుపు మహిళా సంఘం ద్వారా బాధిత కుటుంబానికి 1లక్ష ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందజేశారు. మృతురాలి చిన్న తమ్ముడు తలండి ప్రసిక్ ను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని,ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా100కు,నేరుగా పోలీసులను వెంటనే సంప్రదించాలని ఎస్పి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల,అదనపు కలెక్టర్ డేవిడ్,కాగజ్‌నగర్ డిఎస్పి వాహిదుద్దీన్,డిఆర్ఓ లోకేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ రాణా ప్రతాప్,దహెగాం ఎస్ఐ విక్రం పలువురు అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల దరఖాస్తులకు గడువు పెంచాలి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలం గెర్రె గ్రామానికి చెందిన తలండి శ్రావణి ఇటీవల హత్యకు గురైన ఘటనపై జిల్లా పరిపాలన యంత్రాంగం స్పందించింది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే,జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ లు బాధిత కుటుంబ సభ్యులకు 4లక్షల12వేల500 ఆర్థిక సహాయం ధృవీకరణ పత్రాలు,అదేవిధంగా ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద 5లక్షల విలువైన ఇల్లు నిర్మాణానికి సంబంధించిన పత్రాలను గురువారం అందజేశారు. అంతేకాకుండా పొదుపు మహిళా సంఘం ద్వారా బాధిత కుటుంబానికి 1లక్ష ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందజేశారు. మృతురాలి చిన్న తమ్ముడు తలండి ప్రసిక్ ను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 4వ తరగతిలో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని,ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా100కు,నేరుగా పోలీసులను వెంటనే సంప్రదించాలని ఎస్పి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల,అదనపు కలెక్టర్ డేవిడ్,కాగజ్‌నగర్ డిఎస్పి వాహిదుద్దీన్,డిఆర్ఓ లోకేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ రాణా ప్రతాప్,దహెగాం ఎస్ఐ విక్రం పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్





ఖమ్మం జిల్లా లోకల్ గైడ్,: ఉపాధ్యక్షుడిగా నియమితులైన నరేష్ మోహన్ నాయుడు, టి సి ఎ పత్రిక ఖమ్మం జిల్లా బాడీని అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ కుమార్ నియమించినారు. ఖమ్మం: లోకల్: టి సి ఏ పత్రికా సమావేశంలో ఖమ్మం జిల్లా బాడీని అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ కుమార్ నియమించినట్లు ప్రకటించారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన నరేష్ మోహన్ నాయుడు టి సి ఏ పత్రిక సమావేశంలో ఖమ్మం జిల్లా బాడీని అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ కుమార్ నియమించినట్లు ప్రకటించారు

# 12నదుల నీటితో గంగా హారతి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నేడు బుగ్గ కోనేటి ఆవరణలో 12నదుల నీటితో గంగా హారతి నిర్వహించనున్నట్లు అన్నదాన ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల శివారులో గల బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని కోనేటిలో 12నదుల నీటితో గంగా హారతిని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో గంగా హారతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మహా హారతి కార్యక్రమానికి అశేష సంఖ్యలో భక్తులందరు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ మహోత్తరమైన కార్యక్రమంలో కార్తీక మాస కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున భక్తులందరు రాజరాజేశ్వరి స్వామి దర్శనంతో పాటు గంగా హారతిలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారం పంపిణీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 9,10వ తరగతి ప్రిమేట్రిక్ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి డి భాగ్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో 2025-26 సంవత్సరానికి ప్రిమేట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అవసరం

## -ఓపెన్ యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నేటి సమాజంలో విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అత్యంత అవసరమని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సోషియాలజీ విభాగ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హైస్కూల్‌లో జరిగిన చిల్డ్రన్స్ డే ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులలో కొన్ని చెడు అలవాట్లు పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు, గురువులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సంస్కృతి గ్రూప్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ మాట్లాడుతూ..చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు చేరవేయడం అందరి భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నకోడ గోల్డ్ షాప్ తరపున వెండి రేకులపై ముద్రించిన హనుమాన్ చాలీసా పుస్తకాలను విద్యార్థులకు బహుమతులు గా అందించారు. విద్యార్థులు వివిధ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బాలరాజ్, తల్లిదండ్రులు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## 33/11 కె.వి పెద్ద తండా సబ్ స్టేషన్ పరిధిలో

(లోకల్ గైడ్)14.11.2025 న రేపు ఉదయం 09 :00 గం నుండి 12:00 వరకు33/11 కె.వి వరంగల్ క్రాస్ రోడ్ సబ్ స్టేషన్,33/11 కె.వి పెద్ద తండా సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పెద్దతండా,అండ్ 11కేవి గుర్రాల పాడు ఇండస్ట్రీల్-2 ఫీడర్ లలో మయింటెన్స్ కలదు, కావున బిషప్ హౌస్ ఏరియా,జలగం నగర్, చిన్న తండా బిబిఎం స్కూల్ ఏరియా టీచర్ కాలనీ సాయి ప్రభాతనగర్, నాయుడు పేట, గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి పంచాయితీలా పరిధి లలో విద్యుత్ సరఫరా కి అంతరాయం ఉంటుంది ,కావున గృహ వినియోగదారుల ,ఇండస్ట్రియల్ వినియోగదారులు, వ్యవసాయదారులు గమనించి సహకరించాలని కోరుతున్నాము. జే ప్రభాకర్ రావు ఇదిలాపురం ఏఈ

# చదువుతో పాటు క్రీడల్లో ముందుడాలి : నారాయణ స్కూల్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పట్టణంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రీ ప్రైమరీ విభాగానికి పోటీలను గురువారం పాఠశాల విజయం శ్రీనివాసరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులు మానసికంగా ,ఫిజికల్ గా కూడా దృఢంగా ఉండాలి అనే సంకల్పంతో ఈ పోటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విజేతలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య , ఇ కిడ్జ్ కో ఆర్డినేటర్ దివ్య , వైస్ ప్రిన్సిపల్ జ్యోతి మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రగతి పోషణ మహోత్సవం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గుల లోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రగతి పోషణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నారం సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని 40 మంది గర్భిణీలకి శ్రీమంతం, 47 విద్యార్థులకు అక్షరాభ్యాసం, 27 మంది చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం మరియు 13 మంది కిషోర బాలికలకు స్నేహ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ... గ్రామీణ అభివృద్ధి జరగాలంటే అది తల్లి గర్భం నుండే మొదలు అవుతుంది, కావున గర్భిణీలు మొదటి వెయ్యి రోజులు చాలా జాగ్రత్తగా ఉండి అంగన్వాడి ఏఎన్ఎం డాక్టర్ సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని, పుట్టిన బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తికి చాలా దోహదపడుతుందని తెలియజేశారు, షాద్నగర్ సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ... బాల్య వివాహాలు అరికట్టి పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని భేటీ బచావో బేటి పడావో నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా గతంలో షాద్నగర్ డివిజన్ సిడిపిఓ గా పనిచేసి ప్రస్తుతం స్టేట్ ఆఫీసులో సేవలందిస్తున్న శబన హుస్సేన్ మాట్లాడుతూ... ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఏ విధంగా అయితే ఉంటాయో వారానికి ఏడు రోజులు ఏ విధంగా ఉంటాయో అన్ని రకాల కూరగాయలు, పండ్లు, పాలు, కోడిగుడ్లు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ , సెక్టార్ సూపర్వైజర్లు సంధ్యారాణి, విజయ , జయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ జయప్రకాశ్ ప్రగతి పోషకాహార లోప నిర్మూలన సభ్యులు శంకర్, నవ్య, లావణ్య, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ, ప్రగతి, తులసి, శృతి, జగదీష్, కార్తీక్, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ వాసి అత్యవసర వైద్య చికిత్సకు..

### రూ.1.25 లక్షల ఎల్ఓసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం: హృదయ సంబంధిత తీవ్ర వ్యాధితో బాధపడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన మిరియాల శివరామకృష్ణ అత్యవసర వైద్య చికిత్స కోసం.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 లక్షల ఎల్ఓ సి పత్రం మంజూరు చేసింది. ఈ మేరకు.. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి.. బాధితుడి తండ్రికి ఎల్ఓ సీ అందజేశారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతమై.. పూర్తి ఆరోగ్యంతో.. కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి.. అత్యవసర ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్ఓసి మంజూరు చేయించిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పీడీఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు దాడి చేయడం,పై సమాజం మొత్తం ఖండించాలి

### హన్మకొండ జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):పెరిక కుల ముద్దు బిడ్డ, వరంగల్ జిల్లా గీసుగొండ మండలం, మొగిలిచర్ల గ్రామ వాస్తవ్యుడు, హన్మకొండ లోని స్మైల్ డీజీ స్కూల్ యజమాని మండ శ్రీనివాస్ వర్మ పై బుధవారం రోజున పీడీఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు దాడి చేయడం హేయమైన చర్యగా భావించాలి, అంతే కాకుండా , కులం పేరుతో దూషించాడని ఆరోపించారు. పెరిక కుల సంఘం హన్మకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది అన్నారు. ఈ మేరకు పెరిక కుల సంఘం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెరిక కుల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ స్మైలీ డిజీ స్కూల్ యాజమాని మండ శ్రీనివాస్ వర్మపై పీడీఎస్ యూ విద్యార్థి సంఘం నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని సోమిశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అనంతరం అల్లం రాజేశ్ వర్మ మాట్లాడుతూ స్మైల్ డీజీ స్కూల్ పై దాడి ఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. కుల మతాలకు అతీతంగా విద్యాబోధన చేస్తున్న బీసీలో పెరిక కులానికి చెందిన మండా శ్రీనివాస్ వర్మపై దాడిని సమాజం మొత్తం ఖండించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం హన్మకొండ జిల్లా కోశాధికారి బుద్దె గణేశ్ , ఉపాధ్యక్షులు దొంగరి శ్రీనివాస్, పెరిక కుల హన్మకొండ పరపతి సంఘం అధ్యక్షుడు నల్లపు కోటేశ్వర్, చిట్టి బొమ్మల భిక్షపతి, అచ్చె జగన్, శ్రీధర్ల ఈశ్వర్ కుమార్, చంచు రమేష్ వర్మ, తో పాటు సుమారు 100 మంది సమావేశంలో పాల్గొన్నారు .

# పత్తి రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ.

### సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) ఆమనగల్ మండలంలోనీ పోలేపల్లి గ్రామ సమీపంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుంది. సిసిఐ కేంద్రాన్ని కురిసిన అతి భారీ వర్షాలు కారణంగా దిగుబడి తగ్గిపోయింది. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం అని ఆయన అన్నారు. రైతులకు పత్తిపై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీని మద్దతుధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తో సమన్వయం చేసుకుంటూ పత్తి మద్దతు ధర పెంచే విషయంపై చర్చను లేవదీసి, ధర పెంపునకు కృషి చేస్తాము అన్నారు. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలనుపరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, అధికారులతో కమిటి ఏర్పాటు చేశాము. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించడం జరిగింది. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. కెఎన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా,మాజీ ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ అధికారి,శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీశైలం, జగన్,రమేష్,ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు జగన్.యువజన కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి,కొమ్ము మహేష్, దినేష్ సాగర్,ఫరీద్. తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం లోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన చుక్కాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు కాగుల శేఖర్ యాదవ్ తండ్రి అనారోగ్య. తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కపూర్ మాజీ ఎంపీటీసీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, చుక్కాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్, చుక్కపూర్ మాజీ వార్డ్ మెంబర్ శ్రీను, శ్రీధర్ రెడ్డి, కోడిగంటి వెంకటయ్య,రవి, నదు నరేష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు

# ఆదర్శ ఆటోమోటివ్స్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో న్యూ విక్టోరిస్ కారు ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్) తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆదర్శ ఆటోమోటివ్స్ షోరూమ్ నందు మారుతి నుండి నూతనంగా వెలువడిన విక్టోరిస్ కారును ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనుమాండ్ల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ లో ఆదర్శ ఆటోమోటివ్స్ బ్రాంచ్ ద్వారా అనేకమంది కస్టమర్లకు మారుతి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో కొత్తగా వచ్చిన విక్టోరీస్ కారు అత్యధిక కొనుగోలు కావాలని ఆకాంక్షిస్తున్నానని కస్టమర్లకు ఈ కారు అత్యధిక సేఫ్టీ సంబంధించిన ప్రత్యేకతలు రూపొందించారని తెలిపారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా మారుతి కార్ల డిజైన్లు ఉంటాయని మధ్యతరగతి నుండి అన్ని వర్గాల ప్రజలకు మారుతి కార్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం బ్రాంచ్ మేనేజర్ చిట్టిమల్ల మహేష్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, పంజాల శ్రీకాంత్,అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, ఎనమాల రాకేష్,మరియు సిబ్బంది మౌనిక, రవి, మురళి, రాజు, వరుణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి

## టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పండిట్ పీఈటీల పోస్టులను అప్డేట్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని, డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, వారికి టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ముందు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తమ నిరసన వ్యక్తం చేశారు. మండలంలో గల ఏహెచ్ఎస్ సున్నం బట్టి , ఏజిహెచ్ఎస్ అనంతారం, భీమునిగూడెం, పెదవాగుప్రాజెక్టు, కావడిగుండ్ల, అశ్వారావుపేట ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పండిట్ పీఈటీల పోస్టులను అప్డేట్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని, డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, వారికి టైం స్కేల్ ఇవ్వాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా న్యాయం చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు 317 జీవో బాధితులకు డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాలని, తదితర అనేక డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిఆర్టి లు, డైలీ వేజెస్ వర్కర్లు నిరసన తెలియజేసారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
శుక్రవారం -14- నవంబర్-2025

# తాలిపేరు కాలువల మరమ్మతులు తక్షణం చేపట్టాలి

తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ



దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :తాలిపేరు ప్రాజెక్ట్ ఎడమ కాలువ పై పనుల నిర్వహణ, 2 వ పంటకు నీటీ పంపిణీ అంశములు చర్చించే నిమిత్తం 3 వ జోన్ అనగా నడికుడి రెగ్యులేటర్(39.80 కి.మీ) కింద గల ఆయకట్టు రైతులతో నర్సాపురం రైతు వేదికలో భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. మా వాటా ప్రకారం ఈసారికి 3వ జోన్ కి నీరు ఇవ్వాలని కోరారు. అదే సమయంలో ఎల్డి 4 ఎల్ డి 5 కాలువలకు రిపేర్లు చేయించాలని, తొలకరి పంట కూడా ఈ కాలువల ద్వారా రైతాంగానికి సరైన నీరు అందక నష్ట పోతున్నామని ఎమ్మెల్యేకు, ఈఈ కు తెలిపారు. కిలోమీటర్ కెనాలకు సంబంధించిన లీకేజీలు రిపేర్ చేపిస్తే తాలిపేరు ఆయకట్టు చివర రైతాంగానికి కూడా నీరు అందుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం గానీ రైతు ప్రభుత్వాలు అని చెప్తున్నారు కానీ రైతాంగానికి కావలసిన తాలిపేరు పనులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత 10 సంవత్సరాలు కాలంలో తూరుబాక ప్రాంతంలో నీరు రాక కాలువలు కూడా పూడిపోయినయి అన్నారు. అధికారులు వెంటనే ఈ విషయంపై దృష్టి పెట్టే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యాస శ్రీనివాస్ రెడ్డి, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, కాటబోయిన వెంకటేశ్వర్లు, కాటేబోయిన సత్యం, గుండె సత్యం, గుర్రం వెంకటేశ్వర్లు, వేల్పు సింగయ్య, వేల్పు పంచమి రావు, కుంజా వెంకటేశ్వర్లు, కురసం అర్జునతిరుపతి రావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు అంగన్వాడి కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న వివిధ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్థిక సంఘం నిధులతో ఆయా కేంద్రాల్లో మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తదితర పనులు సకాలంలో పూర్తి కాకపోవడానికి కారణాలేంటని అడిగారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి డిసెంబర్ 15 లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న పలు అంగన్వాడీ కేంద్రాల భవనాలు కూడా ఫిబ్రవరిలోగా పూర్తి కావాలన్నారు. జిల్లాలోని 69 అంగన్వాడీ కేంద్రాల ఆవరణలో కూరగాయల సాగుకు పోషణ్ వాటికల నిర్మాణ పనులు కూడా ఈనెల చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం లేని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్దేశిత గడువులోగా కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో పనుల పురోగతిపై తాను తరచు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానన్నారు. ఆయా మండలాల్లో చేపట్టిన పనులను సంబంధిత ఇంజనీర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయ తీరాజ్ ఈఈ ప్రభాకర్, జిల్లా సంక్షేమ అధికారిని సునంద, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, పలువురు డిప్యూటీ ఈఈ లు, ఏఈఈ లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి

మా ప్రాణాలు కాపాడండి..అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం హనుమకొండ బాల సముద్రం లోని ఏకశిలా పార్కు వద్ద మహా ధర్నా కార్యక్రమం రాష్ట్ర కో కన్వీనర్,జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర అధ్యక్షతన నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంను కేయూ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,పూర్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు ప్రారంబించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర.ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో కలెక్టర్ల ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్మాట్లాడుతూ మహా ధర్నాకు సంఘీభావంగా విచ్చేసిన హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి మా బకాయిలు అందక రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలు వేదనా భరితంగా మరాయన్నారు.చాలా మంది మానసిక వేదనతో చనిపోతున్నారని,ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ముఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయి రిటైర్మెంట్ ఎంప్లాయిస్ బకాయిలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అశోక్ రావు,రఘువీర్,డాక్టర్ దుర్గం రవి,మిరియాల రమేష్,శ్రీనివాస్,రాజిరెడ్డి, సారయ్య, రాజేందర్,శ్యామ్ రావు,మహేందర్ రావు, సంజీవరెడ్డి,సాంబయ్య, డాక్టర్ కృష్ణమూర్తి,సంజీవ రావు,వాసుదేవ,కొమురేల్లి వసుమతి,మూర్తి,150 మంది రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పేరెంట్స్ సంఘం నాయకులు



లోకల్ గైడ్: కరీంనగర్:కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని గురువారం సాయంత్రం తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు, తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాటం కమిటి రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ లు సుధా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలు వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జనరల్ గురుకులాల సమస్యలపై అభివృద్ధి గురించి, పలు విషయాలు చర్చించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారు.

# కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్స్ సాధిస్తాం..

బీసీల ధర్మ పోరాట దీక్ష లో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...వెల్లడి

బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్.



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అష్టాంగ కార్యక్రమాలలో భాగంగా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ సాధన కోసం హనుమకొండ లోని ఏకశిలా పార్క్ వద్ద బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ దీక్షకు హాజరైన సామాజిక ఉద్యమ నాయకులు కూరపాటి వెంకటనారాయణ మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి బీసీల ధర్మపోరాట దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అగ్రవర్ణాలు కూడా వారి జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అనుభవిస్తుంటే, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లను కల్పించడంలో అగ్రవర్ణాల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తే, ఆధిపత్య కులాల పెత్తనం నడవదని భావించి బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.రాబోయే రోజుల్లో బీసీలు చేసే ఉద్యమాలతో ఢిల్లీ పెద్దల దిమ్మ తిరగాలని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గించి, బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసి, భూగర్భంలో కలిపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోది%శీ%పజేసిన బీసీ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు.బీజేపీ కాలగర్భంలో కలవడం ఖాయమన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాతో పాటు చట్టసభలలో రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు సిద్ధంగా ఉందని,కామారెడ్డి డిక్లరేషన్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.బీసీ ధర్మ పోరాట దీక్షకు సంఘీభావంగా హాజరైన మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూనాచారి,వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...కామారెడ్డి డిక్లరేషన్ అంటూ, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తామంటూ ఎన్నికల ముందు వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీల ఓట్లను దండుకొని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తూతూ మంత్రంగా కులగణన చేసి, బీసీలను మభ్య పెట్టేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెడితే తాము మద్దతు ఇచ్చామని, అయినప్పటికీ రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలంటే,అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం ద్వారా చట్టబద్ధత కలుగదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష నేతలతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని ఒప్పించాలని, లేకుంటే ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులతో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పార్లమెంట్ ను స్తంభింపజేయాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఏకమై ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తరహాలో ఏర్పడ్డ జేఏసీ మాదిరిగానే ప్రస్తుతం బీసీ జేఏసీ ఏర్పడిందని, అదే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ జేఏసీని ముందుకు తీసుకెళుతున్న నాయకులకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీసీ జేఏసీ నాయకులు కూరపాటి వెంకట్ నారాయణ,డాక్టర్ కూరపాటి రమేష్, వీరస్వామి,గడ్డం భాస్కర్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, ఎల్లయ్య, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతికుమార్, వల్లాల జగన్,చాపర్తి కుమార్ గాడ్గే, జాగృతి శ్రీశైలం,డాక్టర్ జగదీష్ ప్రసాద్,ఎర్రోజు బిక్షపతి, చోళ్ళేటి కృష్ణమాచారి, గిరిబోయిన రాజయ్య యాదవ్,చంద మల్లయ్య, అరె కటిక సురేష్,వేముల మహేందర్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్,భీమగాని యాదగిరి గౌడ్,గొట్టే మహేందర్,తేల్ల సుగుణ, కిశోర్,చాగంటి రమేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్.
- ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశం.



లోకల్ గైడ్/ తాండూర్: నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి కి సంబంధించి నిర్మాణ దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో నీటిపారుదల, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాండూరు - వికారాబాద్ రోడ్డు నిర్మాణ పనులు, తాండూరు నియోజకవర్గంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను ఆరా తీశారు.నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులు నాణ్యతతో పాటు, రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా నియోజకవర్గంలోని నీటిపారుదల ప్రాజెక్టులు, జరుగుతున్న పనుల గురించి సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

# గోపూజ సకల సౌభాగ్యాలు మూలం.

- గోమాత అంటే సాక్షాత్తు భగవంతుని స్వరూపం.
- గోశాల సమితి అధ్యక్షులు పట్లోళ్ల బాల్ రెడ్డి.
- తాండూర్ గోశాలలో భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమం.
- ప్రత్యేక పూజలు నిర్వహించిన బాల్ రెడ్డి కుటుంబ సభ్యులు.
- భారి సంఖ్యలో పాల్గొన్న భక్తులు.




లోకల్ గైడ్/ తాండూర్: గోపూజ అంటే సకల సౌభాగ్యాలకు మూలం. గోమాతను పూజిస్తే సాక్షాత్తు భగవంతుని పూజించినట్లేనని గోశాల సమితి అధ్యక్షులు, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని గోశాలలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, గోశాల సమితి ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గోశాల అధ్యక్షులు పట్ల బాల్రెడ్డి కుటుంబ సభ్యులు... దీపం వెలిగించి తులసి మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోశాల సమితి సభ్యులందరికీ గోశాలలో పనిచేసే సిబ్బందిని, గోశాలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన దాతలను పూల దండా శాలువలతో ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోశాలను 2013 వ సంవత్సరంలో స్థాపించినప్పుడు ఐదు గోవులతో ప్రారంభించాం. కానీ ఈరోజు సుమారు 300 గోమాతలతొ విశాలమైన షెడ్డు నిర్మించి గోశాల అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ గోవును పెంచుకోవాలని, గోవును పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని స్పష్టం చేశారు. గోశాల కమిటీకి సహకరిస్తున్న హిందూ సోదరులందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో గోశాలను ఉన్నత స్థాయిలో నిలబెడతామని హైందవ సోదరులందరికీ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్రెడ్డి, గోశాల కమిటీ ప్రధాన కార్యదర్శి కిరణ్, కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహ నగరంలో 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞం..

నిర్వాహకులు వనమా సురేష్... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్):ఈ నెల 15, 16 తేదీల్లో అఖిల విశ్వ గాయత్రీ పరివార్, గాయత్రీ తీర్థ శాంతికూజ్ హరిద్వార్ ఆధ్వర్యంలో వరంగల్ మహానగరంలో 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహకులువనమా సురేష్,మార్గం సదానందం గురువారం మీడియాకు తెలిపారు.వరంగల్ హంటర్ రోడ్డులో గల గ్రీన్వుడ్ స్కూల్ వెనక బిఎస్కె గ్రౌండ్లో 15,16 తేదీల్లో రెండు రోజుల పాటు హెూమాలు జరుగుతాయని తెలిపారు.లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ వేడుకకు హరిద్వార్ నుంచి 12 మంది పండితులు వస్తున్నారని తెలియజేశారు.దేశంలోని 24 వందల తీర్థాలలోని పవిత్ర మట్టి,జలాలతో నిండిన కలశాలను హెూమాలు నిర్వహించే యాగశాలకు తీసుకువస్తున్నామన్నారు. ఈ నెల 15 శనివారం సాయంత్రం 3 గంటలకు పోతన విజ్ఞాన పీఠం నుంచి యాగశాలకు పురకలశంతో శోభాయాత్ర నిర్వహస్తామని, సాయంత్రం 7 గంటలకు యాగశాలలో సమగ్ర దీప యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు.16న ఆదివారం ఉదయం 9 గంటలకు 108 హెూమ గుండాలలో జరిగే గాయత్రీ మహాయజ్ఞంలో దాదాపు 3 వేల మంది పాల్గొంటారని పేర్కొన్నారని తెలిపారు.హెూమంలో పాల్గొనే పురుషులు ధోవతి ఉత్తరీయం,మహిళలు పసుపు రంగు చీరలను ధరించి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.ఎన్.శర్మ,ఎర్రం మనోహర్, నంచర్ల పరిపూర్ణాచారి,డాక్టర్ ఝూటాదర్,గాయత్రీ పరివార్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చట్టవిరుద్ధం

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, వాటిని నిర్మూలించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పిలుపునిచ్చారు. గురువారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిపిటీ ద్వారా కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "బాల్య వివాహ ముక్త భారత్"100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో, సమన్వయ పూర్వకంగా నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల1 నుండి 2026 జనవరి 26 వరకు సాగనుందని తెలిపారు. బాల వివాహం అనేది కేవలం చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు, అది ఒక బాలిక జీవితాన్ని, ఆరోగ్యాన్ని, విద్యను, భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్యని తెలిపారు.ప్రతి గ్రామాన్ని "బాల వివాహ ముక్త గ్రామం"గా తీర్చిదిద్దే దిశగా పనిచేయాలన్నారు. చైల్డ్ మ్యారేజ్ ప్రోహిబిషన్ అధికారులు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. బాల్య వివాహ సమాచారం అందిన వెంటనే జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ,తహసీల్దార్, పోలీసులు సమన్వయంతో ఘటనాస్థ లానికి వెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహం సంఘటనలు గమనించిన వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. పాఠశాలల్లో బాల్య వివాహ నిషేధ చట్టం, దాని ప్రకారం 2 సంవత్సరాల జైలుశిక్ష, లక్ష జరిమానా విధించ బడుతుందనే విషయంపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని డిఈఓ ను ఆదేశించారు. ఆశా, అంగన్వాడీ వర్కర్లు గ్రామంలో వివాహ ఆలోచన వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహం తర్వాత కళ్యాణ లక్ష్మి కోసం వయసు సర్టిఫికేట్ తప్పుగా ఇచ్చిన మెడికల్ ఆఫీసర్పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేయబడుతుందని తెలిపారు. ధార్మిక నేతలు, వివాహ నిర్వాహకులు, కేటరర్లు, బ్యాండ్ బాజా నిర్వాహకులు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు వంటి వర్గాలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎందుకంటే వివాహం జరిగే సమయంలో వీరి సహకారమే కీలకమని, వారు బాల్య వివాహాలకు సహకరించకుండా, అందుకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడంలో ముందుండాలని కోరారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు, ర్యాలీలు, బహిరంగ సభలు, స్కూల్ కార్యకలాపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాత వివాహాలకు అర్హులని పేర్కొన్నారు. బాలికలు చిన్న వయసులో వివాహ బంధంలో చిక్కకుండా, చదువుకుని స్వావలంబనతో ఎదగడం సమాజ అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విద్యను ప్రోత్సహించా లన్నారు. ఒక బాలికను రక్షించడం అంటే ఒక తరాన్ని రక్షించడం అని అన్నారు. అన్ని శాఖల అధికారులను, ఎన్జియోలు, స్థానిక నాయకులను ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలనలో ఆదర్శంగా నిలవాలని, మనందరం కలసి పని చేస్తే,'బాల్య వివాహ ముక్త భారత్' లక్ష్యం తప్పక సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహల నిర్మూలన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.శంకర్, ఆర్డీఓ అలివేలు, జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,జిల్లా వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్ మై,జిల్లా సంక్షేమ అధికారి సునంద, అన్ని మండలాల తహసీల్దార్లు, సీడీపీవోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
www.localguidenews.com
శుక్రవారం -14- నవంబర్-2025

## స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలి

### గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ



అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు.జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 వరకు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా :రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు... జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా

### -బండారి రమేష్ యాదవ్ నియామకం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బండారి రమేష్ యాదవ్ టిఆర్పి (తెలంగాణ రాజ్యాధికార పార్టీ) పార్టీకి చేస్తున్న నిరంతర సేవలు, కృషి, కట్టుబాటు పట్ల గౌరవంగా పార్టీ అధిష్ఠానం ఆయనను రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించింది.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ..పార్టీ ఇచ్చిన బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తానని, టిఆర్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా బండారి రమేష్ యాదవ్ నియామకంపై శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని టిఆర్పి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రమేష్ యాదవ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ పటేల్, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, పల్లపు యాదయ్య, జె.శ్రీను, కొండాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వాసుకి, పద్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి టిఆర్పి ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు

# బీసీ లకు 42% రిజర్వేషన్స్ రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలి

### ధర్మ పోరాట దీక్షలో వక్తలు డిమాండ్

హుస్నాబాద్, నవంబర్ 13 లోకల్ గైడ్:-బీసీ లకు 42% రిజర్వేషన్స్ రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.బీసీ ధర్మ పోరాట దీక్ష పిలుపు బీసీ జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారంహుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో బీసీ లకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ తో ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...బీసీ లకు 42% రిజర్వేషన్స్ రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే నని, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదం చేసి, బీసీ లకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్డీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినదంతా చేసిందని, ఇపుడు కేంద్రం దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. కేంద్రం బీసీలకు అనుకూలంగా ఉంటుందో, లేక బీసీ ల ద్రోహి గా ఉంటుందో తేల్చుకోవాల న్నారు. బీసీ జెఏసీ పిలుపు నిచ్చిన ఆందోళనకు బీసీ సమాజం, సహచర సామాజిక కులాలు స్పందించి, ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ దీక్షలో



కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సి. పి. ఐ, బిఎస్ పి పార్టీలు, జెఏసి హుస్నాబాద్ నియోజకవర్గం, మాలమహానాడు, జనజాగృ తి కళాసమితి, బీసీ కుల సంఘాలు పాల్గొన్నాయి. క బీసీ జె ఎ సి కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగ మూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివ య్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, బి ఎస్ పి నియోజకవర్గం అధ్యక్షుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, ఓయూ జెఏసీ, కాంగ్రెస్ నాయకులు గంపల శ్రీనివాస్, జె ఎ సీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య,మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, నాయిని రజిత, కోడూరి శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,గట్టు రాములు, కోడం ప్రభాకర్,బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లుపెరుక భాగ్య రెడ్డి,వల్లపు రాజు, పున్న సది,భూక్య సరోజన బూర వెంకన్న, ముక్కెర సంపత్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, అలువోజు రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి వెంకట రమణ,కోమటి సత్యనారాయణ, నాయిని రజిత, అనిల్, మాలమహానాడు నాయకులు వెన్న రాజు, కిషోర్, నోముల బాలయ్య, ఎండి. హసన్, పచ్చిమట్ల శ్రీకాంత్, శివ, బొల్లి శ్రీనివాస్, కేశవేణి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, సంపత్, శ్రీనివాస్ యాదవ్, కోహెడ కొమురయ్య, గాజుల భగవాన్, ముడిక సంపత్, మెతుకు లక్ష్మణ్, పొన్నం మల్లయ్య, కాషబోయిన సాంబరాజు,మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వ్యవసాయ అధికారుల విత్తన క్షేత్రసందర్శన



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా పాత బెల్లంపల్లిలో వ్యవసాయ శాఖ,బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనం క్షేత్రసందర్శన నిర్వహించారు.ప్రతీ గ్రామంలో నాణ్యమైన విత్తనం కార్యక్రమం కింద వానకాలం 2025లో ప్రతీ గ్రామంలోని ఇద్దరు రైతులకు కెఎన్ఎం12510ఉచితంగా అందజేశారు.రైతులు ఈ విత్తనాన్ని సాగుచేసారు.పాత బెల్లంపల్లి గ్రామంలోని రైతు పోసాని వెంకటేష్ పండించిన వరి పంటను వ్యవసాయ శాఖ అధికారులు,కెవికె శాస్త్రవేత్తలు,కెవికె కోర్డినేటర్ గ్రామ రైతులతో కలిసి సందర్శించారు.ఇతర రైతులు పంటను చూసి సంతృప్తి చెందారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎడిఎ రాజానరేందర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ పంటను ధాన్యంగా అమ్మకూడదని,తోటి రైతులు విత్తనంగా కొనుగోలు చేసుకోవాలని సూచించారు.ఆగ్రోనామిస్ట్ మహేష్ రెడ్డి మాట్లాడుతు కెఎన్ఎం12510 అతి సన్న గింజ వరి రకం అని,అది130రోజుల పంట కాలం రకం అని,వానాకాలం,యాసంగి కి అనుకూలం అని,అగ్గి తెగులు,పాము పొడ తెగులు,బాక్టీరియ ఆకు మచ్చ తెగులును తట్టుకుంటుందని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేం కుమార్ మాట్లాడుతు రైతు వెంకటేష్ పంట సాగులో అన్ని మెలుకువలు పాటించి మంచి దిగుబడి సాధించడానికి చేసిన కృషి అభినందనీయం అన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి అని,ప్రభుత్వం మున్ముందు ఇంకా మంచి మంచి విత్తనాలను అందించనుంది అని,రైతులకు చీడపీడలా నివారణలో అనుమానాలు,సందేహాలు ఉంటే కెవికె శాస్త్రవేతలకు నేరుగా ఫోన్ చేసి సలహాలు పొందాలని తెలిపారు.అనంతరం రైతు పోసాని వెంకటేష్ ను తోటి రైతులు,వ్యవసాయ అధికారులు,కెవికె సిబ్బంది సత్కరించారు.ఈ కార్యక్రమంలో కెవికె కోర్డినేటర్ ప్రసూన,ఆగ్రోనామిస్ట్ మహేష్ రెడ్డి,ఎంటమాలజిస్ట్ వి నాగరాజు,ఉద్యాన శాస్త్రవేత శ్రవంతి,విస్తరణ శాస్త్రవేత సాద్వి,గురిజాల,బెల్లంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్,తిరుపతి,సహకార సంఘం చైర్మన్ చింతం స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హలో బిసిచలో కామారెడ్డి కామారెడ్డి బి సి ఆక్రోశ సభను విజయవంతం చేయాలి

### డాక్టర్ కూరపాటి రమేష్, రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి..... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 13(లోకల్ గైడ్ న్యూస్): 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య చీఫ్ జస్టిస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్, చిరంజీవిలు ఐఏఎస్ రిటైర్డ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్, డాక్టర్ విశారదన్ మహరాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ రాష్ట్ర కన్వీనర్ , బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నేడు వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి కామారెడ్డి బీసీ ఆక్రోష సభ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,15 నవంబర్ 2025 నా కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో వరంగల్ జిల్లా లోని బీసీ, ఎస్సీ,ఎస్టి, ప్రజలువిద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ- జెఏసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య పద్మశాలి, డాక్టర్ కూరపాటి రమేష్, రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారుఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ మేకల సుమన్, డాక్టర్ కే వీరస్వామి ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ ఇస్లావత్ మోహన్ నాయక్, సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మూడు వీరన్న నాయక్, జిల్లా నాయకులు హనుమకొండ జిల్లా కార్యదర్శి గుగులోతు రాజన్న నాయక్, ఆర్గనైజర్ గొల్లపల్లి సురేష్ గౌడ్, జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మాటేటి బాలకృష్ణ, కిరణ్ పద్మశాలి , ఎం జె ఎస్ జిల్లా అధ్యక్షులు సిలువేరు రవి,వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, కెమ్ సత్తి నాగరాజు, జిల్లా నాయకులు రొడ్డ మురళీకృష్ణ, దామెర శ్రావణ్ ఇల్లందుల సుమన్ జన్ను కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులకు హై అలెర్ట్.. ఏపీ నంబర్ తో తెలంగాణలో తిరిగితే..?




తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రతను పటిష్టం చేసేందుకు రవాణా శాఖ చేపట్టిన నూతన ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు వేగం పుంజుకున్నాయి. ఇతర రాష్ట్రాల నెంబర్లతో ముఖ్యంగా ఏపీ నెంబర్లతో తిరుగుతున్నవారు, అలాగే రోడ్డు నియమాలను ఉల్లంఘించే వాహనదారులంతా అప్రమత్తంగా ఉండాలి.రాష్ట్రవ్యాప్తంగా కొత్త ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమల్లోకి రావడంతో తనిఖీలు భారీగా పెరగనున్నాయి.

### పటిష్టమైన ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు

ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. జిల్లా స్థాయిలో 33 ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బృందాల ఏర్పాటు చేసింది.. రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. ప్రతి బృందంలో డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో పాటు అనుభవజ్ఞులైన సిబ్బంది ఉంటారు. నియమాలను ఉల్లంఘించే వాహనాలపై ఇకపై కఠిన చర్యలు తప్పనిసరి కానున్నాయి.

### ఓవర్‌లోడింగ్‌పై 'జీరో టాలరెన్స్'

రోడ్డు భద్రతకు అత్యంత ప్రమాదకరమైన ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలను రవాణా శాఖ ప్రధానంగా టార్గెట్ చేసింది. ఈ కఠిన తనిఖీలకు గురయ్యే వాహనాలు.. లారీలు, బస్సులు,మినరల్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు,సాండ్, ఫ్లైయాష్, స్టోన్ బండ్లు,బిల్డింగ్ మెటీరియల్ వాహనాలు.. ఫిట్‌నెస్ గడువు ముగిసిన లేదా ఫిట్‌నెస్ లేని వాహనాలు.. అవసరమైతే సీజ్ చేసే వరకు చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ మంత్రి స్పష్టం చేశారు.

### ప్రత్యేక దృష్టి సారించిన ప్రాంతాలు

హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ఆర్టీవోలకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ఈ ఆర్టీవోలు వారానికి కనీసం రెండు సార్లు అంతర్‌రాష్ట్ర కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఉల్లంఘనలు ఉన్న వాహనాలు రోడ్డుపై కనిపిస్తే నేరుగా సీజ్ చేయబడతాయి. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, అతివేగం, బహుళ ఈ-చలాన్స్ ఉన్న వాహనాలు పట్టుకుంటారు.

### ప్రయాణికుల వాహనాలపై నిబంధనలు

ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్లు వంటి వాహనాలను కారణం లేకుండా వేధించరాదు అని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. అయితే ప్రయాణికుల బస్సుల్లో ఉల్లంఘనలపై మాత్రం కఠిన చర్యలు తప్పవు.. అనధికార మార్పులు లేదా సీట్‌ల మార్పు చేయరాదు. అత్యవసర నిష్క్రమణ మార్గాల్లో అడ్డంకులు సృష్టించవద్దు..

### చేవెళ్ల దుర్ఘటన తర్వాత వేగవంతమైన చర్యలు

గత వారం జరిగిన చేవెళ్ల రోడ్డు ప్రమాదం నేపథ్యంలో రవాణా శాఖ చర్యలు మరింత తీవ్రమయ్యాయి. కేవలం వారం రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 2,576 వాహనాలపై కేసులు నమోదయ్యాయి. ఇందులో భాగంగా, 352 ఓవర్‌లోడింగ్ లారీలు, 43 బస్సులపై ప్రత్యేక కేసులు నమోదు చేశారు.

### మహిళల కోసం ఉపాధి అవకాశాలు

మహిళలకు ఉపాధి పెంచే దిశగా, మహిళా ఆటో అనుమతులు ఇవ్వడంపై రవాణా శాఖ అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. రాబోయే రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు., ఇన్నోవేటివ్ అవగాహన కార్యక్రమాలు, ప్రతి జిల్లాలో చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్కుల ఏర్పాటు..అలాగే, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ స్కీమ్ గురించి కూడా విస్తృతంగా ప్రచారం చేయనున్నారు.

### వాహనదారులకు హెచ్చరిక

తెలంగాణ రవాణా శాఖ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, భద్రతను పెంచడం లక్ష్యంగా నియమాలను పటిష్టంగా అమలు చేస్తోంది. ఇతర రాష్ట్రాల నెంబర్లతో ఇక్కడ తిరుగుతున్న వాహనదారులు, ఓవర్‌లోడింగ్ చేసేవారు, ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపేవారు వెంటనే అప్రమత్తం కావాలి. లేకుంటే భారీ జరిమానాలు, సీజ్ వంటి చర్యలకు గురికాక తప్పదు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. తొమ్మిది మంది మృతి




ముంబై, నవంబర్ 13: మహారాష్ట్రలో పుణే - బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టింది.ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## ఢిల్లీ పేలుడుతో బీజేపీకి సంబంధం ఉందా.. కాంగ్రెస్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ,:** కర్ణాటక మైనారిటీ వ్యవహారాల మంత్రి బీజెడ్ జమీర్ అహ్మద్ ఢిల్లీ కారు బ్లాస్ట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పేలుడుపై అనుమానాలు వ్యక్తం చేశారు. బీహార్ ఎన్నికలకు ఒక రోజు ముందు పేలుడు జరిగిందని, పేలుడు సమయాన్ని ప్రశ్నించారు. బెంగళూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ పేలుడు ఘటనపై కేంద్రం హోం మంత్రి అమిత్ షా సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. "కారు బాంబు జరగాల్సింది కాదు. బాంబు పేలుడు నవంబర్ 10న జరిగింది. నవంబర్ 11న బీహార్ ఎన్నికలు జరిగాయి" అని ఆయన అన్నారు. బీహార్ ఎన్నికలకు సరిగ్గా ఒక రోజు ముందే ఈ పేలుడు ఎందుకు జరిగిందని అనుమానించారు. ఢిల్లీ పేలుడు నిందితులకు రాజకీయ సంబంధాలు ఉన్నాయనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయని జమీర్ అహ్మద్ అన్నారు. బీజేపీ, ప్రధాని మోడీ అధికారం కోసం ఏ స్థాయికైనా వెళ్లవచ్చని చెబుతున్న నేపథ్యంలో ఈ సందేహం తలెత్తినట్లు ఆయన వివరణ ఇచ్చారు. ఇస్లాంలో ఎక్కడా ఉగ్రవాదంలో పాల్గొనాలని చెప్పలేదని, ఉగ్రవాదంలో పాల్గొనే వారు ముస్లింలు కారని ఆయన అన్నారు. బీహార్‌లో ఎన్నికల ముందు ఒక రోజు ఈ సంఘటన ఎందుకు జరిగిందో దర్యాప్తు ద్వారా మాత్రమే తెలుస్తుందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. ఎన్నికల సమయంలో దేశంలో ఉగ్రవాద దాడులకు కారణం ఏమిటి.? అని ఎక్స్‌లో ప్రశ్నించారు. ఈ ఘటనపై కేంద్రం పూర్తి దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అయితే, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఇవి దిగజారిన రాజకీయాలు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని బీజేపీ ఆరోపించింది.

## చేసిన ఆరోపణలు నిరూపించండి.. డిప్యూటీ సీఎంపై ఎంపీ ఫైర్..!



**అమరావతి,:** శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. పవన్ కళ్యాణ్ ఇటీవల తిరుపతి పర్యటన సందర్భంగా.. మంగళంపేట అటవీ ప్రాంతంలోని అక్రమ ఆక్రమణలపై స్వయంగా పరిశీలన చేశారు. ఆయన ఏరియల్ వ్యూ వీడియోలు, మ్యాపింగ్‌లు, ఉపగ్రహ చిత్రాలతో కూడిన ఆధారాలను విడుదల చేశారు. ఈస్ట్ ఘాట్స్ పరిధిలోని రక్షిత అటవీ భూముల్లో సుమారు 76.74 ఎకరాల భూకబ్జా జరిగినట్లు అందులో పేర్కొన్నారు. ఈ భూములు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవని పవన్ కళ్యాణ్ తన 'ఎక్స్' ఖాతా పోస్టులో తెలిపారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించారు. రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరగడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ దానిపై దర్యాప్తు అవసరమని సూచించారు. అయితే ఈ విషయమై ఆరోపణలు ఎదురుకుంటున్న ఎంపీ మిథున్ రెడ్డి కౌంటర్ అటాక్ ఇచ్చారు. తాజాగా ఆయన పలు విషయాలలో పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిథున్ రెడ్డి ఈ పోస్టులో పవన్ కళ్యాణ్‌ను నేరుగా సవాల్ విసిరారు. ఆయన చేసిన పోస్ట్ లో.. పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ.. మీరు ఆరోపణలు చేసి తర్వాత వెనక్కి తగ్గడంలో నిపుణులు. ఇదే పని మీరు ఎర్రచందనం విషయంలో కూడా చేశారు. ఇప్పుడు మీరు హెలికాప్టర్ నుంచి చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. మేము ఆ భూమిని 2000 సంవత్సరంలో చట్టబద్ధంగా కొనుగోలు చేశాం అని మిథున్ రెడ్డి తెలిపారు. అలాగే, మీరు చేసిన ఆరోపణలు నిరూపించండి. ఆధారాలు ఉంటే బయటపెట్టండి. లేకపోతే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు.

## ఎన్నికల ఫలితాల వేళ పార్టీ కార్యకర్తలతో తేజస్వి సమావేశం



పాట్నా : బీహార్‌లో 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. నవంబర్ 14న వాటి ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌డిఏ కూటమి పాల్పడే రాజ్యాంగ విరుద్ధ చర్యలకు సంసిద్ధులవ్వాలని ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఆర్‌జెడి పార్టీ కార్యకర్తలు, ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు, ఆఫీస్ బేరర్లతో సహా అందరితో ఆన్‌లైన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. కౌంటింగ్ సమయంలో పాటించాల్సిన మార్గదర్శకాలను తేజస్వియాదవ్ సూచించారు. దేశంలో రెండు దశాబ్దాల తర్వాత.. ఎస్ఐఆర్ నిర్వహించిన తర్వాత నిర్వహించిన మొదటి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. ఓట్ల లెక్కింపు సమయంలో ఏదైనా రాజ్యాంగ విరుద్ధమైన కార్యాకలాపాలు జరుగుతాయి. వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండే విషయంపై ఆ పార్టీ నేతలతో తేజస్వి ఆన్‌లైన్ సమావేశంలో మాట్లాడారు. ఈ విషయాన్ని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## "క్రెడిట్ చోరీ స్కీం" చాలా బాగుంది

### - సిఎం చంద్రబాబుపై జగన్ కామెంట్స్



ఇంటర్నెట్ : ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న "క్రెడిట్ చోరీ స్కీం" చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ "ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా అసలు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, అన్నీ ఈ ప్రభుత్వమే చేసినట్టుగా పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్న చంద్రబాబు క్రెడిట్ చోరీ స్కీం చాలా హేయమని జగన్ ఆగ్రహించారు.

# రా...రమ్మని

## మన్యంలో ఆహ్వానిస్తున్న టూరిస్ట్ స్పాట్‌లు ఇప్పటికే ఆరంభమైన సందర్శకుల రాక



చుట్టూ ఎత్తైన కొండలు... ఆకాశాన్ని తాకుతున్నట్టు ఉండే భారీ వృక్షాలు...పరమశివుని జటాజూటం నుంచి జాలువారుతున్నట్టు జలపాతాల హొయలు... పాల సంద్రం భువిలో వెలిసిందా అనేలా శ్వేతవర్ణ మేఘాల సోయగాలు... పచ్చి గాలి మధురాను భూతి...మట్టి గంధం సువాసన... పక్షుల కిలకిలా రావాలు, ఆకుల సవ్వడులు... ఇలా పంచేంద్రియాలను ప్రకృతితో మమేకం చేసే మరెన్నో ప్రత్యేకతల స్వర్గధామం... అల్లూరి మన్యం. పర్యాటక సీజన్‌లో ఈ అందాలు ద్విగుణీకృతమవుతాయి. కొద్ది రోజులు సాధారణ జీవితం గురించి మరిచిపోయి ఎంచక్కా ప్రకృతితో మమేకమవ్వాలను కుంటున్న వారికి ఇది సరైన సమయం.

పాడేరు: మన్యంలో పర్యాటక సీజన్ ప్రారంభమైంది. నవంబర్ మొదటి వారం నుంచి జనవరి నెలాఖరు వరకూ నెలకు రెండు లక్షల మంది పర్యాటకులు అల్లూరి జిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తారు. దీంతో సుమారు నెలకు రూ.5 కోట్లపైనే బిజినెస్ జరుగుతుంది. సహజ ప్రకృతి అందాలకు నిలయమైన ఏజెన్సీలో ఈ సీజన్‌లో అప్పుడే పర్యాటకుల సందడి ఆరంభమైంది. జిల్లాలో బొర్రాగుహలు, వంజంగి హిల్స్, లంబసింగి, చాపరాయి జలపాతం తదితర ప్రాంతాలను ఎక్కువగా సందర్శిస్తున్నారు. పర్యాటకుల కోసం ఎకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా వంజంగి హిల్స్ వద్ద అటవీశాఖ రూ.35 లక్షల వ్యయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

### నలుచెరగులా...

జిల్లాలోని 22 మండలాలున్నాయి. పర్యాటకంలో ప్రతీ మండలానికి ఓ ప్రత్యేకస్థానం ఉంది. అనంతగిరి నుంచి ఎటపాక వరకు అన్ని మండలాల్లోను పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. ప్రతి ఏడాది దేశంలోని పలు ప్రాంతాలతో పాటు విదేశాల నుంచి పర్యాటకులు భారీగా తరలివస్తారు. ఇక్కడి ప్రకృతి అందాలకు పర్యాటకులంతా ఫిదా అవుతారు. పాడేరు మండలంలోని వంజంగి హిల్స్ విశ్వవ్యాప్తంగా గుర్తింపుపొందాయి. ఈకొండలపై సూర్యోదయం, మేఘాల అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. అరకులోయ మండలంలోని మాడగడ,చింతపల్లి మండలంలోని చెరువులవేనం, హుకుంపేట మండలంలోని సీతమ్మకొండ ప్రాంతాలు మంచి వ్యూపాయింట్‌లుగా పర్యాటకులను అలరిస్తున్నాయి. ఇక్కడ పొగమంచు,సూర్యోదయం అందాలు అబ్బుర పరుస్తున్నాయి. అనంతగిరి మండలంలోని బొర్రాగుహలతో పాటు అరకులోయలోని పద్మాపురం గార్డెన్,గిరిజన మ్యూజియం,లంబసింగి,సిలేరు,మారేడుమిల్లి.మోతుగూడెం పర్యాటక ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి నెలకొంది.

### జలపాతాల హొరు

జిల్లా వ్యాప్తంగా ఉన్న జలపాతాలను సందర్శించేందుకు పర్యాటకులు భారీ ఎత్తున తరలివస్తున్నారు. పెదబయలు మండలంలోని పిట్టల్మ'ర్ర, అనంతగిరిలోని కటికి, తాడిగుడ, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి, సీలేరు ప్రాంతంలోని ఐస్‌గెడ్డ, మోతుగూడెంలోని పొల్లూరు, మారేడుమిల్లి ప్రాంతాలలో జలపాతాలకు పర్యాటకుల తాకిడి నెలకొంది. దేవీపట్నం, వి.ఆర్.పురం ప్రాంతాలలో పాపికొండల విహార యాత్రకు లాంచీలపై పర్యాటకులు తరలివెళుతున్నారు.

### వలిసె పూల అందాలు అదుర్స్

ఈసీజన్‌లో వలిసెపూలు పర్యాటకుల మదిని దోచుకుంటున్నాయి.భూమికి పసుపు రంగేసినట్టు ఉండే వలిసెపూల తోటల్లో ఫొటోలు తీసుకునేందుకు సందర్శకులు ఎంతో ఇష్టపడుతున్నారు.

### ఏటా భారీగా వ్యాపారం

పర్యాటకులు అధికంగా తరలివస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఈ సీజన్‌లో వ్యాపారలావాదేవీలు భారీగా జరుగుతాయి. నెలకు రూ.5 కోట్లపైనే వ్యాపారం జరుగుతుంది. పాడేరు, అనంతగిరి, అరకులోయ, జి.మాడుగుల, చింతపల్లి, రంపచోడవరం, మారేడుమిల్లి ప్రాంతాల్లో హొటళ్లు, ఇతర వ్యాపారులకు అధిక ఆదాయం సమకూరుతుంది. పర్యాటక ప్రాంతాల్లో స్థానిక గిరిజనులు కూడా పలు రకాల ఫుడ్ కోర్టులు,చికెన్ వంటకాలు,అటవీ,వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలతో జీవనోపాధి పొందుతున్నారు.

### ప్రకృతి అందాలు కొలువైన 'గుడి'సె

రంపచోడవరం: దట్టమైన అడవి.. మధ్యలో ఎత్తైన కొండపై మెలికలు తిరిగే ఎర్రమట్టి దారి.. మార్గమధ్యంలో ఆకట్టకునే జలపాతం ఇవన్నీ కలిపి ప్రకృతి అందాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారేడుమిల్లి కొండలు మారాయి. మారేడుమిల్లికి సుమారు 36 కిలోమీటర్లు దూరంలో తూర్పు కనుమల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని గడ్డి కొండలు(గ్రాస్ ల్యాండ్స్)లో ఉన్న గుడిసె అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. ఎత్తైన కొండల మధ్య సూర్యోదయాన్ని, ప్రకృతి అందాలను తనివి తీరా చూసేందుకు రాష్ట్రాలు దాటి మరీ పర్యాటకులు వస్తున్నారు.

### మారేడుమిల్లికి 36 కిలోమీటర్ల దూరం

మారేడుమిల్లికి 36 కిలో మీటర్ల దూరంలో ఉన్న గుడిసె పర్యాటక ప్రాంతాన్ని తిలకించేందుకు సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. మారేడుమిల్లి నుంచి 22 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసిన తరువాత ఆకుమామిడి కోట గ్రామం వస్తుంది. అక్కడ నుంచి మరో 14 కిలోమీటర్లు ప్రయాణిస్తే గుడిసె కొండలను చేరుకోవచ్చు. ఆకుమామిడి కోట వద్ద ఉన్న ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహనాలకు రూ. 300, మనిషికి రూ. 100 చెల్లించిన తరువాత ఆ రోడ్డులో ప్రయాణిస్తే పుల్లంగి గ్రామం వస్తుంది. అక్కడ నుంచి గుడిసె వెళ్లేందుకు ఎత్తైన కొండల మధ్య ఘాట్ రోడ్డులో ప్రయాణించాలి. కొండ పై భాగానికి చేరుకున్న తరువాత అక్కడ విశాలమైన గడ్డితో కూడిన మైదానం కనిపిస్తుంది. ఇక్కడి అందాలు, సూర్యోదయం దృశ్యాలు పర్యాటకులను మంత్ర ముగ్ధులను చేస్తాయి. గతంలో రాత్రి సమయంలో అక్కడే పర్యాటకులు ఉండేందుకు అటవీ శాఖ వారు అనుమతించారు. పర్యాటకుల సంఖ్య పెరిగిపోవడంతో అక్కడ విపరీతంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో రాత్రి బసను రద్దు చేశారు. ఆకుమామిడి కోట పరిసర ప్రాంతాల్లో రాత్రి బస చేసి, తెల్లవారుజాము 4 గంటల సమయంలో గుడిసెలో సూర్యోదయాన్ని చూసేందుకు పర్యాటకులు వెళతారు. గుడిసె ప్రాంతంలో పర్యాటకులు గడిపేందుకు నవంబర్ నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకూ అనుకూలంగా ఉంటుంది. ఆకుమామిడి కోట నుంచి గుడిసె కొండమీదకు ప్రైవేట్ వాహనాల్లో పర్యాటకులను తీసుకువెళ్లేందుకు రూ. 3వేల వరకు చార్జి చేస్తున్నారు.

### క్యాంపెయిన్ టెంట్లకు గిరాకీ

సీజన్‌లో రోజుకు కనీసం వెయ్యి మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు. దీంతో ఇక్కడ క్యాంపెయిన్ టెంట్లకు గిరాకీ పెరిగింది. రంపచోడవరం, మారేడుమిల్లిలో ఈ టెంట్లను అద్దెకు ఇస్తారు. టెంట్ సైజును బట్టి రూ.500 నుంచి రూ.750 వరకూ వసూలు చేస్తున్నారు. పర్యాటకుల్లో కొందరు మారేడుమిల్లిలో గల ప్రైవేట్, ఎకో టూరిజం గదుల్లో బస చేసి, తెల్లవారుజామున కొండమీదకు వెళతారు.

### దుంపవలస జలపాతం

ఆకుమామిడి కోట నుంచి బోడ్లంక వెళ్లే రహదారిలో గల దారగెడ్డ గ్రామం నుంచి దుంపవలస వెళ్లాలి. అక్కడి జలపాతం పర్యాటకులను కట్టిపడేస్తోంది. గుడిసె వెళ్లేందుకు వచ్చిన పర్యాటకులు దుంపవలస జలపాతంలో స్నానాలు చేస్తూ ప్రకృతి అందాలను తిలకిస్తూ మైమరిచిపోతారు. ఆకుమామిడి కోట నుంచి సుమారు 25 కిలోమీటర్లు దూరంలో ఈ జలపాతం ఉంది.

## బీజేపీ 501 కేజీల లడ్డూల ఆర్డర్ జేడీ(యూ) అభ్యర్థి 'మటన్' పార్టీ!

**బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదలవ్వడానికి ఇంకా రెండు రోజులు ఉండగానే పార్టీలన్నీ పండగ వాతావరణంలో మునిగిపోయాయి! ఫలితం అధికారికంగా రాకముందే, గెలుపు సంబరాల కోసం బీజేపీ ఏకంగా 501 కేజీల లడ్డూలు ఆర్డర్ చేసిందట. ఇదెక్కడి ఓవర్ కాన్ఫిడెన్స్ అనుకుంటున్నారా?**

### ఖుషీఖుషీగా కమలదళం

ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీఏకే పట్టం కట్టడంతో, కమలదళం నాయకులకు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. 'కౌంటింగ్ రోజు మాకు హోలీ, దసరా, దీపావళి, ఈద్.. అన్ని పండగలూ ఒకేసారి వచ్చేస్తాయి!'.. అంటూ బీజేపీ కార్యకర్త కృష్ణ కుమార్ కల్లూ తెగ సంబరపడుతున్నారు. ఈ భారీ లడ్డూల ఆర్డర్ రావడం నిజమేనని పట్నాలోని మిఠాయి కొట్టు యజమాని కూడా ధ్రువీకరించారు. ఏకంగా 501 కేజీల లడ్డూలను నవంబర్ 14 ఉదయం డెలివరీ చేయాల్సి ఉందట. అంటే.. బీజేపీ కార్యాలయాలు మిఠాయి దుకాణలను తలపించబోతున్నాయన్నమాట!

### మర్డర్ కేసు అభ్యర్థి 'మాంసం' విందు!

ఇదొక్కటే కాదు.. ఈసారి గెలుపుపై ఆశలు పెట్టుకున్న మరో కీలక అభ్యర్థి సంబరం ఇంకాస్త 'గట్టిగా' ఉంది. జేడీ(యూ)కి చెందిన మోకామా అభ్యర్థి అనంత్ సింగ్, ఒక హత్య కేసులో జైలులో ఉన్నప్పటికీ, తన విజయాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అనంత్ సింగ్‌కు ఇప్పటికే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఉంది. అందుకే, ఆయన ఈసారి తన మద్దతుదారులు, ఓటర్ల కోసం నవంబర్ 14న పట్నాలో భారీ విందు ఏర్పాటు చేశారు. అంతా ఊహించినట్టే జరిగితే, ఆ రోజు అక్కడ పెద్ద మటన్ బిర్యానీ పార్టీ జరిగే అవకాశం ఉంది!

## ఫలితాలకు ముందే పార్టీల ఏర్పాట్లు



### 'లడ్డూలు వెర్సెస్ మటన్' వార్

మొత్తానికి, ఓట్ల లెక్కింపు ముందే బిహార్‌లో 'లడ్డూలు వెర్సెస్ మటన్' వార్ మొదలైందన్నమాట! ఈ అతి విశ్వాసాన్ని చూసి ఆర్జేడీ యువనేత తేజస్వీ యాదవ్ నవ్వుకుంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ బీజేపీ అత్యున్నత నాయకత్వం కనుసన్నల్లోనే వస్తున్నాయని కొట్టిపారేస్తున్నారు! నవంబర్ 14న కౌంటింగ్ తర్వాత ఈ 501 కేజీల లడ్డూలు అందరి నోరు తీపి చేస్తాయో లేక ఈ భారీ 'స్వీట్' ఆర్డర్ చూసి మిగిలిన పార్టీలు కన్నీరు పెట్టుకుంటాయో చూడాలి.

# మరి హంతకులెవరు?



తమ కంటి దీపాలు హఠాత్తుగా కనుమరుగైనప్పుడు తల్లితండ్రులకు ఒక్కసారిగా చుట్టూ ఉన్న ప్రపంచం కుప్పకూలినట్టవుతుంది. తమ పంచప్రాణాలనూ ఎవరో పిండేసినట్టు విలవిల్లాడిపోతారు. ఢిల్లీ శివారులో ఉన్న నోయిడా సమీపంలోని నిఠారి గ్రామంలో 19 ఏళ్ల క్రితం జరిగింది ఇదే. తప్పిపోయిన పిల్లలు ఇద్దరు దుర్మార్గుల చేతుల్లో కడతేరి పోయారని దర్యాప్తు అనంతరం సీబీఐ తేల్చి, న్యాయస్థానం ఉరిశిక్షలు కూడా విధించాక... దాదాపు రెండు దశాబ్దాలు గడిచాక కేసు వీగిపోతే? ఈ కేసులో ఒక దోషి వ్యాపారవేత్త మణిందర్ సింగ్ పంథేర్ లోగడే నిర్దోషిగా బయటపడగా... పదమూడు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని 12 కేసుల్లో నిర్దోషిగా తేలి, ఒక కేసులో మాత్రం యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న మరో దోషి సురేందర్ కోలీ సైతం నిరపరాధేనని తాజాగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చింది. శిక్షలు పడినప్పుడు, మరీ ముఖ్యంగా ఉరిశిక్ష పడిన తీవ్రమైన కేసుల్లో కేవలం ఊహల ఆధారంగా దోషాన్ని నిర్ధారించలేమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం తెలిపింది. ఈ కేసులో కేవలం కోలీ ఒప్పుకోలు ప్రకటన, కూరగాయలకు ఉపయోగించే చాకు తప్ప సాక్ష్యాధారాలెక్కడని ప్రశ్నించింది. జాతీయ స్థాయిలో పతాకశీర్షికలకెక్కిన ఈ కీలక కేసు విషయంలో పేలవమైన దర్యాప్తు సాగిందంటే ఎవరిని నిందించాలి? 2006 చివరిలో వెల్లడైన ఈ ఉదంతం దేశం మొత్తాన్ని కుదిపేసింది. మొదట 8 మంది ఆడపిల్లలకు సంబంధించినవిగా భావించిన మానవ కంకాళాలు మురికి కాల్వలో లభ్యమైనప్పుడు అంతకు రెండు మూడేళ్ల ముందు మాయమైన తమ పిల్లలకు సంబంధించినవే కావొచ్చని పేద కుటుంబాలు తల్లడిల్లాయి. ఛానెళ్లు అంతంత మాత్రంగానే ఉన్న ఆ కాలంలో కూడా మీడియాలో వెలువడే కథనాలు చదివి, విని దేశం దిగ్భ్రాంతి చెందింది. పిల్లల్ని ప్రలోభపెట్టి తీసుకెళ్లి అత్యాచారాలు చేసి హతమార్చారని, అందులో ఒక టీనేజ్ యువతి కూడా ఉందని దర్యాప్తులో వెల్లడైంది. మొత్తంగా 22 మంది కంకాళాలు దొరికాయని అప్పట్లో చెప్పారు. తాను ఆరుగురు పిల్లలపై, ఒక యువతిపై అత్యాచారాలు జరిపి హతమార్చానని కోలీ తెలిపాడు. అతను ఇచ్చిన సమాచారంతో ఇంటి సమీపంలో తవ్వినప్పుడు మృతదేహాలు లభ్యమయ్యాయన్నారు. ఈ వ్యవహారంలో అపహరణ, అత్యాచారం, హత్య, సాక్ష్యాధారాల ధ్వంసం మాత్రమే కాక నరమాంస భక్షణ, శరీరాంగాల కోత, శవసంభోగం వగైరాలున్నాయి. ఇందుకు ఒక డాక్టర్ సహకరించాడని అరెస్టు చేయగా, అతనిపై మొదట్లోనే కేసు వీగి పోయింది. హతమార్చటానికి ముందు ఈ పసిపిల్లలతో నీలిచిత్రాలు తీశారన్న కథనా లొచ్చాయి. పంథేర్ ఇల్లు 'భయంకరమైన కొంప'గా ముద్రపడింది. 12 కేసుల్లో కోలీని దోషిగా నిర్ధారించి ఉరిశిక్ష విధించారు. వాటన్నిటినీ అలహాబాద్ హైకోర్టు కొట్టేసింది. యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న మరో కేసులో సైతం ఇప్పుడు నిర్దోషిగా బయటపడ్డాడు. పదిహేనేళ్ల బాలిక అత్యాచారం, హత్య కేసులో పంథేర్ 2009లో విడుదలయ్యాడు. న్యాయస్థానాలు ఒక రకంగా నిస్సహాయమైనవి. దర్యాప్తు తీరును కూలంకషంగా పరిశీలించి, నిందితులపై ఉన్న సాక్ష్యాధారాలేమిటో చూసి తీర్పునిస్తాయి తప్ప మీడియా కథనాలనుబట్టో, దర్యాప్తు సంస్థల లీకుల ఆధారంగానో వ్యవహరించవు. ఈ కేసులో ప్రశ్నార్థక ఒప్పుకోళ్లు, వాటి ఆధారంగా మీడియా సంచలన కథనాలే తప్ప దర్యాప్తు సక్రమంగా జరగలేదని ధర్మాసనం వెలువరించిన తీర్పే చెబుతోంది. ఏమాత్రం పసలేని ఆరోపణల ఆధారంగా కోలీకి శిక్ష విధిస్తే న్యాయవిఘాతం చేసినవారమవుతామనీ, న్యాయప్రమాణాలకు ఈ ఆధారాలు ఏమాత్రం నిలబడలేవనీ న్యాయమూర్తులు అనటం గమనార్హం. నేర నిర్ధారణలో ఎంతో అభివృద్ధి సాధించిన ఈ దశలో కూడా దేశం మొత్తాన్ని కుదిపేసిన కేసులో వైఫల్యం చెందటం దురదృష్టకరం. పంథేర్, కోలీలిద్దరూ నిర్దోషులు సరే... మరి అసలు హంతకులెవరు? వారు ఇప్పటికీ చట్టానికి దొరక్కుండా తప్పించుకుంటున్నారనుకోవాలా? కనీసం దేశవ్యాప్తంగా దర్యాప్తు విభాగాలన్నీ ఈ ఉదంతాన్ని ఒక గుణపాఠంగా స్వీకరించి ముమ్ముందు మరింత జాగరూకతతో మెలగటం అవసరమని గుర్తిస్తే మంచిది.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీలో విటమిన్ డి లోపం ఉన్నట్లే.. ఏయే ఆహారాలను తీసుకోవాలంటే..?

మన శరీరంలో ఎముకలు ఆరోగ్యంగా ఉండాలన్నా, రోగ నిరోధక శక్తి పెరగాలన్నా అందుకు విటమిన్ డి ఎంతగానో దోహదం చేస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే కేవలం ఇవే కాదు, ఇంకా అనేక రకాల జీవక్రియలకు విటమిన్ డి అవసరం అవుతుంది. అయితే ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. దీర్ఘకాలిక రోగాలకు మందులను వాడడం, ఎల్లప్పుడూ సూర్య రశ్మి తగలకుండా ఇంట్లోనే ఉండడం లేదా కార్లు, ఆఫీసుల్లో గడపడం, శారీరక శ్రమ చేయకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి విటమిన్ డి లోపం వస్తోంది. విటమిన్ డి లోపం ఉన్నవారికి పలు వ్యాధులు కూడా వస్తున్నాయి. అయితే విటమిన్ డి లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. వాటిని గమనించడం ద్వారా విటమిన్ డి లోపం ఉందన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

### విటమిన్ డి లోపం ఉంటే కనిపించే లక్షణాలు..

విటమిన్ డి లోపం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ముఖ్యంగా తరచూ దగ్గు, జలుబు బారిన పడుతుంటారు. ఒక పట్టాన ఇవి తగ్గవు. ఎల్లప్పుడూ నీరసంగా, అలసటగా అనిపిస్తుంది. చిన్న పని చేసినా విపరీతంగా అలసిపోయినట్లు ఫీలవుతారు. ఎముకలు బలహీనంగా మారుతాయి. చేతులు, కాళ్లు, వెన్ను భాగాల్లో ఉండే ఎముకలు నొప్పిగా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన ఉంటుంది. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. గాయాలు, పుండ్లు త్వరగా మానవు. కొందరికి ఎముకలు మరీ బలహీనంగా మారి చిన్న దెబ్బలకే విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. అలాగే జుట్టు రాలుతుంది. శిరోజాలు అంద విహీనంగా మారుతాయి. కండరాల నొప్పులు ఉంటాయి. ఎవరిలో అయినా ఈ లక్షణాలు అన్నీ కనిపిస్తుంటే వారిలో




విటమిన్ డి లోపం ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాలి. విటమిన్ డి లోపం ఉన్నవారికి వైద్యులు ట్యాబ్లెట్లను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. అలాగే ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకుంటే ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

### ఎంత అవసరం..?

విటమిన్ డి రోజువారి అవసరం సాధారణంగా వయస్సును బట్టి మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఏడాది వయస్సు ఉన్నవారికి రోజుకు 400 ఐయూ వరకు విటమిన్ డి అవసరం అవుతుంది. 1 ఏడాది నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్నవారికి రోజుకు 600 ఐయూ మోతాదులో విటమిన్ డి కావాలి. 19 ఏళ్లకు పైబడిన వారికి, 70 ఏళ్ల లోపు ఉన్నవారికి రోజుకు 600 ఐయూ, 70 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 800 ఐయూ మోతాదులో విటమిన్ డి కావల్సి ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 800 ఐయూ మోతాదులో విటమిన్ డి లభించేలా చూసుకోవాలి. దీని వల్ల విటమిన్ డి లోపం రాకుండా చూసుకోవచ్చు. అయితే విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకు కావల్సిన మోతాదు కన్నా ఎక్కువగానే తీసుకోవాలని వైద్యులు ట్యాబ్లెట్లను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది.

### ఏమేం తీసుకోవాలి..?

విటమిన్ డి మనకు సాధారణంగా సూర్య రశ్మి ద్వారా లభిస్తుంది. రోజు ఉదయం 8 గంటల లోపు సూర్య రశ్మిలో కనీసం 20 నిమిషాల పాటు గడిపితే



దాని వల్ల చర్మం కింద భాగంలో విటమిన్ డి దానంతట అదే తయారవుతుంది. ఇది శరీర అవసరాలకు సరిపోతుంది. విటమిన్ డి లోపం ఉన్న వారు పలు ఆహారాలను కూడా తీసుకోవచ్చు. ఇది మనకు ఎక్కువగా పాలు, పెరుగు, చీజ్, కోడిగుడ్లు, చేపలు, రొయ్యలు, పుట్ట గొడుగులు, పచ్చి బఠానీలు, పాలకూర వంటి వాటిల్లో లభిస్తుంది. ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది. దీంతో విటమిన్ డి లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

# చింత గింజలను పడేయకండి.. వాటిని ఇలా తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..



చింతపండును మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పప్పు, పులుసు, చారు, రసం వంటి వంటల్లో వేస్తుంటారు. చింత పండు వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే చింత పండును ఉపయోగించే సమయంలో అందులో ఉండే గింజలను తీసేస్తారు. చింత గింజలను పడేస్తారు. కానీ ఆయుర్వేద ప్రకారం చింత గింజలు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేస్తాయి. చింత గింజలను ఆయుర్వేద వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు, వ్యాధులను నయం చేసేందుకు ఉపయోగిస్తారు. చింత గింజల్లో అనేక పోషకాలు సైతం ఉంటాయి. ప్రోటీన్లు, అమైనో ఆమ్లాలు, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో అధికంగా ఉంటాయి. కనుక ఈ గింజలను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

చింత గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. పెద్ద పేగు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. చింత





గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చింత గింజలను తీసుకోవడం వల్ల పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. దీంతో మనం తినే ఆహారంలో ఉండే కొవ్వు పదార్థాలు సక్రమంగా జీర్ణం అవుతాయి. చింత గింజలు షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం చింత గింజలను తినడం వల్ల వాటిల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

### కీళ్ల నొప్పులకు..

చింత గింజల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజలను తింటుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ వంటి కీళ్ల సమస్యలు, మోకాళ్ల సమస్యలు ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఈ గింజలను తినడం వల్ల కీళ్లలో గుజ్జు పెరుగుతుంది. దీంతో కీళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఈ గింజల్లో క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తాయి. దీంతో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. చింత గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

### దంతాలు, చిగుళ్లకు..

చింత గింజల్లో యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల దంతాలకు ఎంతో మేలు చేస్తాయి. చింత గింజల పొడితో దంతాలను తోముకోవచ్చు. దీని వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఇక చింత గింజలను తినాలంటే పలు సూచనలను పాటించాల్సి ఉంటుంది. ముందుగా చింత గింజలను సేకరించి శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తరువాత వాటిని పెనంపై వేయించాలి. అనంతరం పొట్టు తీసేయాలి. తరువాత వాటిని మెత్తని పొడిలా పట్టుకుని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని రోజుకు ఒక టీస్పూన్ మోతాదులో ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. రోజులో ఏదైనా సమయంలో భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఈ నీళ్లను తాగాల్సి ఉంటుంది. అదే దంతాలకు అయితే ఈ పొడిని నీటితో కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చి దాంతో తోముకోవచ్చు. ఇక కొందరు వేయించిన చింత గింజలను నేరుగా తింటారు. అలా కూడా తినవచ్చు. రోజూ గుప్పెడు మోతాదులో వీటిని తినవచ్చు. ఇలా చింత గింజలను వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# అల్లంను ఇలా తీసుకోండి.. అధిక బరువు సులభంగా తగ్గుతారు..!

అల్లాన్ని మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో అద్భుతమైన ఔషధ విలువలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అల్లం రసం తాగినా లేదా అల్లాన్ని తింటున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అనేక వ్యాధులను తగ్గించేందుకు మనకు అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే అధిక బరువును తగ్గించడంలోనూ అల్లం ఎంతగానో పనిచేస్తుంది. దీన్ని పలు విధాలుగా తీసుకోవడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.



### అల్లం, నిమ్మరసం..

అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. అల్లంను వాడితే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆకలి పెరుగుతుంది. ఆకలి లేని వారు అల్లం రసంను తాగుతుంటే ఫలితం ఉంటుంది.

అల్లంను తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అల్లం వల్ల పొట్ట దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మానసిక ప్రశాంతతను సైతం ఇది అందిస్తుంది. ఒక పాత్రలో కొన్ని నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లాన్ని తురిమి వేయాలి. అనంతరం ఆ నీళ్లను బాగా మరిగించాలి. తరువాత వాటిని వడకట్టి అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా రోజూ పరగడుపున తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.



### అల్లం రసం, తేనె..

ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లం వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి కలపాలి. తరువాత ఆ నీళ్లను తాగాలి. వీటిని కూడా ఉదయం పరగడుపునే తాగాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువును తగ్గించడంలో ఈ మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగాలి. రోజూ ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. ఈ మిశ్రమం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు సైతం తగ్గిపోతాయి.

### సలాడ్స్‌తో..

మీరు రోజూ తినే పండ్లను ముక్కలుగా కట్ చేసి సలాడ్‌లా చేసుకుని అందులో చిన్నపాటి అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఇలా తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మీరు తినే ఆహారంలోనూ ఇలా అల్లం ముక్కలను కలిపి తినవచ్చు. ఈ విధంగా అల్లంను తీసుకుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కేవలం బరువు తగ్గడమే కాకుండా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# మోకాళ్ల నొప్పులు ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు.. తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!

వయస్సు మీద పడుతున్న కొద్దీ శరీరంలో మినరల్స్ శాతం తగ్గుతుంది. ముఖ్యంగా క్యాల్షియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి మినరల్స్‌తోపాటు విటమిన్ డి కూడా తగ్గుతుంది. దీంతో సహజంగానే ఎముకలు బలహీనంగా మారుతాయి. దీని ప్రభావం మోకాళ్లలో, కీళ్లలో ముందుగా కనిపిస్తుంది. దీని వల్ల ఆయా భాగాల్లో నొప్పులు వస్తుంటాయి. అయితే వయస్సు మీద పడకపోయినా కొందరికి యుక్త వయస్సులో అయినా సరే పలు ఇతర కారణాల వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. అలాగే ఆ ప్రాంతంలో వాపులు కూడా ఉంటాయి. సాధారణంగా మోకాళ్లలో ఉండే పలు రకాల ఎముకలు లేదా నాడులు, కండరాలకు దెబ్బలు తగలడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులు అప్పటికప్పుడు రాకపోయినా తరువాత నెమ్మదిగా వచ్చి ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఆస్టియో ఆర్థరైటిస్ లేదా ఆర్థరైటిస్ సమస్య ప్రారంభంలో ఉన్నా, గౌట్ ప్రారంభంలో ఉన్నా, పలు రకాల మందులను దీర్ఘకాలికంగా ఉపయోగిస్తున్నా, శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువ సేపు చేసినా, గంటల తరబడి కూర్చుని ఉన్నా మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులను తగ్గించేందుకు పలు ఇంటి చిట్కాలు పనిచేస్తాయి. అలాగే పలు రకాల ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

### చిట్కాలు..

మోకాళ్ల నొప్పులకు శొంఠి, జీలకర్ర, పుదీనా ఆకుల మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. వీటిని 30 గ్రాముల చొప్పున తీసుకోవాలి. మిరియాలను 15 గ్రాముల మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. అన్నింటినీ కలిపి మెత్తగా నూరి పొడి చేయాలి. దీన్ని పూటకు అర టీస్పూన్ చొప్పున రోజుకు రెండు పూటలా అ ం కప్పు నీటిలో కలిపి తీసుకోవాలి. ఇలా చేస్తుంటే కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అలాగే ఈ నొప్పులకు వెల్లుల్లి కూడా బాగానే పనిచేస్తుంది. వెల్లుల్లి రెబ్బలను రెండు తీసుకుని కాస్త దంచి ఒక టీస్పూన్ తేనెతో కలిపి తీసుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను దంచి పాలలో వేసి మరిగించి ఆ పాలను కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అదేవిధంగా ఆముదం పప్పును తింటుండం వల్ల కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. ఆముదం పప్పును ఒక గింజతో మొదలు పెట్టి రోజుకు ఒక గింజ చొప్పున పెంచుతూ ఏడు రోజుల పాటు తినాలి. తరువాత ఎనిమిదో రోజు నుంచి ఒక్కో గింజను తగ్గించుకుంటూ తినాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### ఇవి కూడా అవసరమే..

గసగసాలను నీటిలో నానబెట్టి ఆ నీళ్లను తాగుతున్నా కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అర టీస్పూన్ శొంఠి పొడి, ఒక టీస్పూన్ నువ్వుల పొడి, అర టీస్పూన్ బెల్లంలను కలిపి ముద్దగా నూరి దాన్ని రోజుకు రెండు సార్లు తీసుకోవాలి. అర కప్పు శొంఠి కషాయంలో రెండు టీస్పూన్ల ఆముదం కలిపి రెండు పూటలా తీసుకోవాలి. అలాగే లేత మునగ ఆకులను నెయ్యిలో వేయించి తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. ఈత వేర్లకు చెందిన బెరడును కషాయంగా చేసి తాగుతుండాలి. దీని వల్ల కూడా సమస్య తగ్గుతుంది. మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇవి మనకు ఎక్కువగా చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌లో ఉంటాయి. కనుక ఈ ఆహారాలను తరచూ



తినాలి. అలాగే వంటల్లో ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా ఉపయోగించాలి.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

మోకాళ్ల నొప్పులు తగ్గేందుకు గాను యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి మోకాళ్లపై భారాన్ని తగ్గించవచ్చు. దీంతో మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, చెర్రీలు, నారింజ, నిమ్మ, పాలకూర, బ్రోకలీ, క్యాప్సికం, చిలగడదుంపలు వంటి ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే పసుపును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపు కలిపిన గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. లేదా పసుపును పాలలో కలిపి తాగాలి. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. అల్లం కూడా యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక రోజూ అల్లం రసం సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే మోకాళ్ల నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\